పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 59 ఆదివారం 31-5-2026 పేజీలు 12 వేల 5/-

## టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీపై రాళ్లు, కోడి గుడ్లతో దాడి

**పశ్చిమ బెంగాల్ మే 30 మీడియా టుడే**



ఇటీవలి పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో జరిగిన హింసాత్మక ఘటనల్లో బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన టీఎంసీ నేత, ఎంపీ అభిషేక్ బెనర్జీకి చేదు అనుభవం ఎదురైంది. సోనార్‌పూర్‌కు వెళ్లిన ఆయనపై కొందరు రాళ్లు, కోడి గుడ్లతో దాడి చేశారు. మరికొందరు దొంగా..దొంగా.. అంటూ బెనర్జీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో, సెక్యూరిటీ సిబ్బంది ఆయనను వెంటనే అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్లిపోయారు. ఈ ఘటనపై అభిషేక్ బెనర్జీ స్పందించారు. ఈ దాడి వెనుక బీజేపీ హస్తం ఉందని ఆరోపించారు. 'వాళ్ల దృష్టిలో ప్రజాస్వామ్యం అంటే ఇదే. ఎన్నికలు పూర్తై నెల కూడా కాలేదు. పోలీసులు కనుచూపు మేరలో ఎక్కడా కనిపించట్లేదు' అని మీడియాతో అన్నారు. తాను సోనార్‌పూర్‌కు వస్తున్నట్టు ముందే సమాచారం ఇచ్చినా అధికారులు ఎలాంటి భద్రతా ఏర్పాట్లు చేయలేదని అరోపించారు. పోలీసులు, ఇతర భద్రతా దళాలు ఇక్కడకు వచ్చే వరకూ తాను అంగుళం కూడా కదిలేదిలేదని చెప్పారు. స్థానిక రోడ్లు, ఇతర మౌలిక వసతులు సరిగా లేవని కొందరు నిరసనకు దిగినట్టు తెలుస్తోంది. వానాకాలంలో రోడ్లు జలమయం అయ్యి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు వాపోతున్నారు. రోడ్లకు మరమ్మతులు చేయాలని, మంచినీటి సరఫరాను మెరుగు పరచాలని తాము గతంలో ఎన్నిసార్లు అభ్యర్థించినా ప్రభుత్వం నుంచి స్పందన కరువైందని చెప్పారు. టీఎంసీ 15 ఏళ్లుగా అధికారంలో ఉన్నా తమ ప్రాంతంలో అభివృద్ధి జరగలేదని ఆరోపించారు.

## ఆటా మహాసభలకు కేటీఆర్‌కు ఆహ్వానం

- అమెరికాలో తెలుగు మహాసభలు
- ఆటా ప్రతినిధులతో భేటీ
- హాజరుపై సానుకూల స్పందన



**హైదరాబాద్, మే 30 మీడియా టుడే**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ను అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) ప్రతినిధుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. వచ్చే ఏడాది అమెరికాలో నిర్వహించనున్న ఆటా తెలుగు మహాసభలకు హాజరుకావాల్సిందిగా ఈ సందర్భంగా ఆయనను ఆహ్వానించింది. అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రంలో 2026 జూలై 31, ఆగస్టు 1, 2 తేదీల్లో నిర్వహించనున్న 19వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ తెలుగు మహాసభల వివరాలను ఆటా ప్రతినిధులు కేటీఆర్‌కు వివరించారు. మహాసభల ద్వారా తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు జయంత్ చల్లా, కాన్ఫరెన్స్ నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేముల మహాసభల నిర్వహణకు సంబంధించిన ప్రణాళికలను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. భేటీలో అమెరికాలో నివసిస్తున్న భారతీయుల పరిస్థితులు, ప్రవాస భారతీయుల పాత్ర, ప్రస్తుత రాజకీయ పరిణామాలు వంటి అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. తెలుగు సమాజం అభివృద్ధికి ప్రవాస భారతీయులు చేస్తున్న సేవలను ప్రతినిధులు ప్రస్తావించారు. కార్యక్రమంలో ఆటా కాన్ఫరెన్స్ కోఆర్డినేటర్ తిరుమల రెడ్డి, ఈశ్వర్ రెడ్డి బండా తదితరులు పాల్గొన్నారు. తెలుగు సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ఆటా చేపడుతున్న కార్యక్రమాలను కేటీఆర్ అభినందించినట్లు తెలిసింది. మహాసభలకు హాజరుకావాలన్న ఆహ్వానంపై కేటీఆర్ సానుకూలంగా స్పందించినట్లు ఆటా ప్రతినిధులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలను కలిపే వేదికగా ఆటా మహాసభలు కొనసాగుతున్నాయని, ఈసారి కూడా భారీ స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఉదయాన్నే ఆవిర్భావ వేడుకలు



**హైదరాబాద్, మే 30**

తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న మండుటెండల నేపథ్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉదయం పూట నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజలు, అతిథులు ఎండల కారణంగా ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 2న హైదరాబాద్‌లోని పేరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉదయం 8.30 గంటలకు ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కార్యక్రమం సమయాన్ని కుదించి సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. జాతీయ పతాకా విష్కరణతో పాటు అవతరణ దినోత్సవానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను గంటన్నర వ్యవధిలో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.

## ఆపరేషన్ సిందూర్‌కు దళాలు సిద్ధం

- సరిహద్దుల్లో అప్రమత్తంగా త్రివిధ దళాలు
- శత్రు కదలికలపై నిరంతర నిఘా
- ప్రజల మద్దతు ఎంతో కీలకం

**న్యూఢిల్లీ, మే 30 మీడియా టుడే**



భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసిన ఆయన, అవసరమైతే ఆపరేషన్ సిందూర్ 2.0 చేపట్టేందుకు త్రివిధ దళాలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. సరిహద్దు ప్రాంతాల్లో ప్రస్తుతం నెలకొన్న ప్రశాంతతను శాశ్వత పరిస్థితిగా భావించరాదని, అది కేవలం తాత్కాలికమే కావచ్చని హెచ్చరించారు. దేశ భద్రతకు సంబంధించిన ప్రతి అంశాన్ని సైన్యం నిశితంగా పరిశీలిస్తోందని జనరల్ ద్వివేది తెలిపారు. శత్రు దేశాల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగుతోందని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సైనిక దళాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు వెల్లడించారు. ఆధునిక యుద్ధ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని త్రివిధ దళాల మధ్య సమన్వయాన్ని మరింత పెంచుతున్నామని ఆయన తెలిపారు. భూసేన, నౌకాదళం, వైమానిక దళం మధ్య సమాచార మార్పిడి, వ్యూహాత్మక సహకారం పటిష్ఠంగా కొనసాగుతోందన్నారు. యుద్ధరంగంలో ప్రతి కదలికను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. సైనికుల భద్రతతో పాటు పౌరుల రక్షణ కూడా తమకు అత్యంత ప్రాధాన్యమని జనరల్ ద్వివేది స్పష్టం చేశారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించేలా అన్ని రక్షణ దళాలు ఇరవై నాలుగు గంటలూ అప్రమత్తంగా పనిచేస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ విషయంలో ఎల్లప్పుడూ అత్యున్నత స్థాయి సన్నద్ధత కొనసాగుతోందన్నారు. సమాచార యుద్ధం ఆధునిక కాలంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న ఆయన, ఈ రంగంలో విజయం సాధించాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు. సామాజిక మాధ్యమాలు, ఇతర వేదికల ద్వారా వ్యాపించే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. అధికారిక వర్గాల ద్వారా విడుదలయ్యే సమాచారాన్నే ప్రజలు విశ్వసించాలని కోరారు. దేశ ప్రజలంతా ఒకే లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే శత్రువుల కుట్రలను సమర్థంగా తిప్పికొట్టగలమని జనరల్ ద్వివేది పేర్కొన్నారు. జాతీయ భద్రత అనేది కేవలం సైన్యం బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత కూడా అని అన్నారు. దేశ రక్షణ విషయంలో ప్రజల అప్రమత్తత, ఐక్యత, విశ్వాసం ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు.

## వారం రోజుల్లో కొనుగోళ్లు పూర్తి

- రైతులకు ఇబ్బందులు రాకూడదు
- ధాన్యం తరలింపుపై సమీక్ష - అధికారులకు మంత్రి ఆదేశాలు

**సంగారెడ్డి, మే 30 మీడియా టుడే**



జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్తో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులతో మంత్రి ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం ఎంత మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిందో, ఇప్పటివరకు ఎంత మేర కొనుగోలు జరిగిందో, ఎంత ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతుల ఖాతాల్లో కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో జమ అవుతున్నాయా లేదా అనే అంశంపై కూడా వివరాలు సేకరించారు. ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాల లభ్యత, రవాణా ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీసిన మంత్రి, ఎక్కడా జాప్యం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి నిల్వ సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద తగిన రక్షణ చర్యలు చేపట్టి రైతుల పంట నష్టపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, సబ్ కలెక్టర్ ఉమాహారతి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై యూఏఈ రహస్య దాడులు?

- వెలుగులోకి వచ్చిన సంచలన కథనం
- ఇంధన కేంద్రాలపై లక్ష్యంగా దాడులు
- గల్ఫ్ దేశాల్లో పెరుగుతున్న ఉద్రిక్తతలు

**వాషింగ్టన్,మే 30 మీడియా టుడే**





ఇరాన్‌పై ఇప్పటి వరకు అమెరికా, ఇజ్రాయెల్ మాత్రమే ప్రత్యక్షంగా సైనిక చర్యలు చేపట్టాయని ప్రపంచవ్యాప్తంగా భావిస్తూ వచ్చారు. అయితే తాజాగా వెలుగులోకి వచ్చిన అంతర్జాతీయ మీడియా కథనాలు పశ్చిమాసియా దేశమైన యూఏఈ కూడా రహస్యంగా ఇరాన్‌పై దాడులు నిర్వహించినట్లు సూచిస్తున్నాయి. ఈ అంశం అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ ఆరోపణలను స్వతంత్రంగా ధృవీకరించలేదని పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనాన్ని ఉటంకిస్తూ వచ్చిన నివేదికల ప్రకారం, అమెరికా, ఇజ్రాయెల్ అందించిన నిఘా సమాచారంతో యూఏఈ రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. హర్మూజ్ జలసంధి పరిసర ప్రాంతాల్లోని ఇరాన్‌కు చెందిన ఇంధన మౌలిక వసతులు, ఆయిల్ రిఫైనరీలు, పెట్రోకెమికల్ కేంద్రాలపై లక్ష్యంగా దాడులు జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా లావన్ దీవిలోని రిఫైనరీపై దాడి జరిగినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఇరాన్ గతంలో గల్ఫ్ దేశాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లతో దాడులు నిర్వహించింది. యూఏఈ కూడా అమెరికా, ఇజ్రాయెల్‌కు సహకరిస్తోందనే ఆరోపణలతో ఇరాన్ తరచూ లక్ష్యంగా చేసుకున్నట్లు కథనాలు చెబుతున్నాయి. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి యూఏఈపై వేల సంఖ్యలో డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించినట్లు పలు నివేదికలు వెల్లడించాయి. కొన్ని దాడులు చమురు నిల్వ కేంద్రాలు, పారిశ్రామిక ప్రాంతాలు, పౌర మౌలిక వసతులపై ప్రభావం చూపినట్లు సమాచారం. ఇరాన్ దాడులకు ప్రతీకారంగానే యూఏఈ కఠిన వైఖరి అవలంబించినట్లు తెలుస్తోంది. గల్ఫ్ దేశాలన్నీ కలిసి ఇరాన్‌పై ఉమ్మడి సైనిక చర్యకు దిగాలని యూఏఈ ప్రతిపాదించిందని, అయితే సౌదీ అరేబియా దీనికి మద్దతు ఇవ్వలేదని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ప్రాంతీయ స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకుని ఉద్రిక్తతలు మరింత పెరగకుండా చూడాలని సౌదీ భావించినట్లు సమాచారం. యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో యూఏఈ, ఇజ్రాయెల్ మధ్య రక్షణ సహకారం మరింత బలపడినట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఇరాన్ క్షిపణి దాడులను ఎదుర్కొనేందుకు అధునాతన వైమానిక రక్షణ వ్యవస్థల వినియోగంపై ఇరు దేశాలు కలిసి పనిచేసినట్లు సమాచారం. ప్రాంతీయ భద్రతా పరిస్థితులపై ఉన్నతస్థాయి చర్చలు కూడా జరిగినట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఈ అంశాలపై అధికారిక ప్రకటనలు మాత్రం వెలువడలేదు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో యూఏఈ పాత్రపై వస్తున్న ఈ కథనాలు కొత్త చర్చకు దారితీశాయి. ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఘర్షణల్లో గల్ఫ్ దేశాల ప్రమేయం పెరుగుతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఈ సమాచారంలో చాలా భాగం మీడియా నివేదికల ఆధారంగా మాత్రమే వెలువడినందున అధికారిక ధృవీకరణ కోసం అంతర్జాతీయ వర్గాలు ఎదురుచూస్తున్నాయి.

## చైనా అణు స్థావరాల విస్తరణ

- ఎడారిలో భారీ నిర్మాణాలు
- పెరుగుతున్న క్షిపణి సామర్థ్యాలు - శాటిలైట్ చిత్రాల్లో వెల్లడి

**బీజింగ్, మే 30 మీడియా టుడే**



చైనాలోని జిన్‌జియాంగ్ ప్రాంతంలో ఉన్న ఎడారి ప్రాంతాల్లో భారీ స్థాయిలో సైనిక నిర్మాణాలు కొనసాగుతున్నట్లు తాజాగా వెలుగులోకి వచ్చిన శాటిలైట్ చిత్రాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా అణు ఆయుధాలకు సంబంధించిన స్థావరాల వద్ద కొత్త నిర్మాణాలు చేపడుతున్నట్లు అంతర్జాతీయ రక్షణ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ పరిణామం ప్రపంచ వ్యాప్తంగా వ్యూహాత్మక వర్గాల దృష్టిని ఆకర్షిస్తోంది. ఉయ్‌గర్ ప్రాంతంలోని సైనిక సముదాయాల వద్ద కొత్త లాంచ్ ప్యాడ్లు, భూగర్భ బంకర్లు, సమాచార ప్రసార కేంద్రాలు నిర్మిస్తున్నట్లు శాటిలైట్ చిత్రాల్లో కనిపించినట్లు నివేదికలు వెల్లడించాయి. దీర్ఘశ్రేణి క్షిపణుల నిర్వహణకు అనువుగా ఈ నిర్మాణాలు రూపొందిస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా ఖండాన్ని చేరగల సామర్థ్యం కలిగిన క్షిపణుల మోహరింపుకు ఈ ప్రాంతాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్లు అంచనా వేస్తున్నారు. నివేదికల ప్రకారం ఉయ్‌గర్ ప్రాంతంలోని సైనిక కేంద్రం వద్ద దాదాపు ఎనభైకి పైగా లాంచ్ ప్యాడ్ల నిర్మాణం కొనసాగుతోంది. దీనితో పాటు మొబైల్ క్షిపణి ప్రయోగ వాహనాలు, వైమానిక రక్షణ వ్యవస్థలు, ఆధునిక సైనిక పరికరాల మోహరింపును కూడా చైనా పెంచుతున్నట్లు సమాచారం. గతంలో ఈ ప్రాంతంలో ఇంత విస్తృత స్థాయిలో నిర్మాణాలు కనిపించలేదని నిపుణులు చెబుతున్నారు. శాటిలైట్ దృశ్యాల విశ్లేషణలో భాగంగా ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలు, ఉపగ్రహ సమాచార కేంద్రాలు, కమాండ్ నియంత్రణ కేంద్రాల నిర్మాణం కూడా కొనసాగుతున్నట్లు గుర్తించారు. ఆధునిక యుద్ధ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సైనిక మౌలిక వసతులను బలోపేతం చేసే ప్రయత్నంగా దీనిని విశ్లేషిస్తున్నారు. భవిష్యత్తులో వ్యూహాత్మక ప్రతిస్పందన సామర్థ్యాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా ఈ చర్యలు ఉన్నట్లు భావిస్తున్నారు. అణు దళాల భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు ప్రత్యేక రక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నట్లు రక్షణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎడారి ప్రాంతంలోని వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ నిర్మాణాలు కొనసాగుతున్నాయని అంతర్జాతీయ భద్రతా పరిశోధకులు పేర్కొంటున్నారు. భూగర్భ సదుపాయాలు, అత్యవసర కమాండ్ కేంద్రాలు కూడా ఈ ప్రణాళికలో భాగమై ఉండవచ్చని చెబుతున్నారు. చైనా చేపడుతున్న ఈ నిర్మాణాలు ప్రపంచ వ్యాప్తంగా వ్యూహాత్మక సమతౌల్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జిన్‌జియాంగ్ ప్రాంతంతో పాటు ఘాన్సు ప్రావిన్సులోని అణు స్థావరాల భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా ఈ చర్యలు సాగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ నిర్మాణాలపై చైనా ప్రభుత్వం అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించలేదు.

# అశ్వారావుపేటలో కలెక్టర్ అంకిత్ విస్తృత పర్యటన

**- గురుకుల నిర్మాణాలు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష**

**అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలు**

**- జూన్ 2 నాటికి గృహప్రవేశాలకు సిద్ధం కావాలి - కలెక్టర్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే30(మీడియా టుడే):** అశ్వారావుపేట పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ అంకిత్ శనివారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు, తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాల అమలులో నాణ్యత, పారదర్శకత, వేగం ఉండాలని స్పష్టం చేశారు.మొదటగా నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పనుల పురోగతి, నాణ్యత, భవనాల నమూనాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ విద్యాసంస్థలను నిర్మిస్తోందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలకు అనుసంధాన రహదారులు, తాగునీరు, విద్యుత్, అంతర్గత రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కూడా సమాంతరంగా పూర్తి చేయాలని సూచించారు.

**తహసీల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ...**

అశ్వారావుపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ భూ భారతి, సాదా బైనామా, భూ సర్వేలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార పురోగతిని సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత కాలంలో పరిష్కరించి, రెవెన్యూ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న వినతుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు...**



ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష నిర్వహి ంచిన కలెక్టర్ రైతులకు ఎలాంటి ఇబ్బం దులు కలగ కుండా కొనుగోలు కేంద్రా లను సమర్థవ ంతంగా నిర్వహిం చాలని ఆదేశించారు. తూకం, రవాణా, చెల్లింపుల విషయంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి..**

మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో మంజూరైన 957 ఇందిరమ్మ ఇండ్లలో 926 నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, 200 ఇండ్లు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. పూర్తయిన ఇళ్లను, చివరి దశలో ఉన్న ఇళ్లను జూన్ 2 నాటికి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభం కాని ఇళ్లను వెంటనే గ్రౌండింగ్ చేసి పనులు ప్రారంభించాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహాయం అందించాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ కిషోర్, మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, హౌసింగ్ ఏఈ మదన్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనలో దూసుకుపోవాలి

**నడిగూడెం , మే 30(మీడియా టుడే)-:**

లక్ష్యసాధనలో విద్యార్థులు దూసుకుపోవాలని కోదాడ విజయీభవ ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతిలో పాఠశాల, మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన కె. శ్రావణి, వి, యశ్విత, బత్తిని సంజన, వి. భవ్య లను శనివారం ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మేమెంటో లు బహుకరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధనలో వెనకడుగు వేయకూడదన్నారు. చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సమాజంలో పదిమందికి ఉపయోగపడే విధంగా అందరి ప్రశంసలను అందుకునేలా ఎంచుకున్న లక్ష్యం



ఉపయోగపడాలన్నారు. గురుకుల పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని అత్యధిక మార్కులను సాధించడం పట్ల బాలికలను అభినందించారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. చదువు నేర్పిన గురువులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి బాలికలను అభినందిస్తూ చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు పొందాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయీభవ ట్రస్ట్ సభ్యులు చారుగండ్ల ప్రవీణ రాజశేఖర్, గారినణె శ్రీధర్, సత్యబాబు, సినీ నటుడు శివారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

**-పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 30 :** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధి నిర్వహణ చేపట్టాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, డిజిటల్ రికార్డుల నిర్వహణ మరియు క్షేత్రస్థాయి భద్రతా చర్యలపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ జారీ చేసిన ముఖ్యమైన ఆదేశాలు:?నేపాలి మరియు ఇతర రాష్ట్రాల కార్మికుల గుర్తింపు వివరాల నమోదు తప్పనిసరి.కరీంనగర్ పరిధిలో దాదాపు 1000 మంది వరకు నేపాలీలు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని, ప్రస్తుతం వారిలో కేవలం 169 మంది వివరాలు మాత్రమే నమోదయ్యాయని సిపి తెలిపారు. ఇతర రాష్ట్రాలు మరియు దేశాల నుండి ఇక్కడికి వచ్చి కూలీలుగా, కార్మికులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను, వారి అధికారిక గుర్తింపు కార్డుల తో సహా సంబంధిత పోలీస్ స్టేషన్లలో రికార్డు చేయాలని ఆదేశించారు. యజమానులు సైతం తమ వద్ద పనిచేసే వలస కార్మికుల వివరాలను పోలీసులకు అందించాలని సూచించారు.?సీసీటీఎన్ఎస్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు డేటా అప్‌లోడ్:భవిష్యత్తులో కేసుల పరిశోధన, ట్రాకింగ్ మరియు రికార్డుల పరిశీలన అంతా పూర్తిగా సీసీటీఎన్ఎస్ పైనే ఆధారపడి ఉంటుందని సిపి స్పష్టం చేశారు.అందువల్ల, పోలీస్ స్టేషన్ లో నమోదయ్యే ప్రతి కేసు యొక్క పూర్తి వివరాలను నిర్ణీత గడువులోగా ఎలాంటి ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు.?రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై కఠిన నిఘా:సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులు, రౌడీ షీటర్లు మరియు హిస్టరీ షీటర్ల కదలికలపై స్థానిక పోలీసులు




24 గంటలూ నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. పాత నేరస్థుల ప్రవర్తనను నిశితంగా గమనిస్తూ, నగరంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.మాల్ఖానాల సమర్థవంతమైన నిర్వహణ:పోలీస్ స్టేషన్లలోని మాల్ఖానా కేసులకు సంబంధించిన స్వాధీనపరుచుకున్న సొత్తు వస్తువుల గది నిర్వహణ అత్యంత పారదర్శకంగా, క్రమపద్ధతిలో ఉండాలని సిపి స్పష్టం చేశారు.మాల్ఖానాలోని ప్రతి వస్తువు రికార్డులలో స్పష్టంగా నమోదు కావాలని, వాటి భద్రత విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.?ఈ సమీక్షా సమావేశంలో కమిషనరేట్ పరిధిలోని ఏసీపీ సిసిఆర్బీ శ్రీనివాస్ జి, ఇన్స్పెక్టర్ సరిలాల్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులకు అండ సిఐటియు జెండా

**కార్మిక హక్కుల పరిరక్షణ కై పోరాటం చేద్దాం.**

**నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమాలు చేద్దాం**

**సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు.**

**కోదాడ, మే 30 (మీడియా టుడే)-:**

కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ ప్రజాస్వామ్య విలువల రక్షణ మత సామ్రాజ్య పరిరక్షణ సామాజిక న్యాయం సాధన అనే మహత్ర లక్ష్యంతో 1970 మే 30న ఏర్పడిన సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు )దేశ కార్మిక ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు అన్నారు. స్థానిక కోదాడ పట్టణంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వివిధ ప్రాంతాలలో సిఐటియు జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ 1970 మే 30న ఏర్పడిన సిఐటియు నాటి నుండి నేటి వరకు కేవలం వేతనాల పెంపు నియమాల పరిరక్షణ కోసం మాత్రమే కాకుండా, కార్మిక వర్గాన్ని సమాజ మార్పు దిశగా చైతన్య పరిచే శక్తిగా ఎదిగింది. దేశ రాజకీయాలు ఆర్థిక విధానాలు సామాజిక మార్పులపై అవగాహన కలిగి ఉండాలని భావించి కార్మికులలో రాజకీయ చైతన్యం పెంపొందించడంలో సిఐటియు ప్రత్యేక పాత్ర పోషించిందని వారన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ




సంస్థలను బలహీనపరిచే ప్రైవేటీకరణ ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే కార్పొరేటీకరణకు ఉద్యోగ భద్రతను దెబ్బతీసే లేబర్ కోడ్స్ వాటి రూల్స్ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ విధానాల ద్వారా కార్మిక వర్గాన్ని అసంఘటితంగా మార్చే కుట్రలకు వ్యతిరేకంగా సిఐటియు నిరంతరం పోరాటాలు సాగిస్తుందని దేశంలో రాష్ట్రంలో సంఘటిత సంఘటన కార్మికులకు సిఐటియు జెండ అండగా ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో సిఐటియు ఆవిర్భావ రోజు ఒక విజ్ఞాపిక దిన మాత్రమే కాదు అది భవిష్యత్తు పోరాటాలకు దిశా నిర్దేశం చేసే రోజు ఈరోజు ప్రతి కార్మికుడు ఒక ప్రతిజ్ఞ చేయాల్సిన రోజు కార్మిక వర్గ ఐక్యతను బలోపేతం చేసేందుకు యావత్ కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు ఎం రామారావు, కొలికపంగు వెంకటేశ్వర్లు, శరభంద రెడ్డి, సిద్దెల రాంబాబు సత్తిరెడ్డి బి శ్రీనివాస్ ఇటికల శేషయ్య కొండయ్య వెంకన్న లక్ష్మి, తిరపయ్య, బొల్లం సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలకు నిప్పు పెడితే జరిమానా



**నడిగూడెం, మే 30(మీడియా టుడే)-:**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం లోని రామాపురం గ్రామం లో గ్రామపంచాయతీ సెక్రటరీ నర్సింహా రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ సభలో గ్రామ సర్పంచ్ వెంకట రెడ్డి మాట్లాడుతూ... వరి కొయ్యలకు నిప్పు పెట్టడం తో భూసారం దెబ్బతినడం తో పాటు, పశు వులకు తినడానికి గ్రాసం లేకుండా పోతుందని అన్నారు. ఎవరైనా వరి కొయ్యలకు నిప్పు పెడితే 25 వేల జరిమానా విధించాలని తీర్మానం చేశారు.నిప్పు పెట్టిన వ్యక్తుల గుర్తించి గ్రామపంచాయతీ దృష్టికి తీసుకొని వచ్చిన వారికి 5 వేల బహుమతి అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో రైతులు, తదితరులు పాల్గొన్నారు

## ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి.



**నడిగూడెం, మే 30(మీడియా టుడే)-:**

రెక్కాడితేనే ఆ కుటుంబం పూట గడవని పరిస్థితి లో ఉన్న ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగాలేక అనారోగ్యం పాలైన ఆ యువకుడికి తానున్నానంటూ భరోసా కల్పిస్తూ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన మానవత్వం చాటుకున్న గార్లపాటి మహేష్ రెడ్డి మండల పరిధిలోని కరివిరాల గ్రామానికి చెందిన పాతకోట్ల హరీష్ అనారోగ్య పాలై హాస్పిటల్ నుండి ఇంటికి రాగానే ఆ యువకుడి కుటుంబానికి మహేష్ రెడ్డి శనివారం నగదును అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన మహేష్ రెడ్డికి హరీష్ తోపాటు హరీష్ తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, శశిధర్, రమేష్ శ్రీధర్ పాల్గొన్నారు

## సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

**డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ**



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే30 ( మీడియా టుడే ):** ప్రభుత్వం ఏర్పాటు అనంతరం మొట్టమొదటిసారిగా జిల్లాకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం డిసిసి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగా తో కలసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వెనుకబడిన కొమురం భీం జిల్లాను అభివృద్ధి చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి జిల్లాకు రానున్నట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. పివిజిటీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల మంజూరు కోసం కృషి సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని వివరించారు. సీఎం పర్యటనలో భాగంగా జూన్ 1న కేరా మేరీ మండలం కొల్లం కొతారి గ్రామంలోని 28 ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించడంతోపాటు కోలం గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకి కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ సమీపంలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సీఎం బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కొమురం భీం జిల్లా నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు, రెండు లక్షల ఆసరా పెన్షన్ల మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు తారీక్, భీమ్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాదవేణి మల్లేష్, కార్యదర్శి శంకర్, నాయకులు దీపక్ ముండే , జక్కయ్య, వాసుదేవ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ అన్నారావు పదవి విరమణ





**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే30( మీడియా టుడే ):** జిల్లా పోలీస్ కార్యాలయం నందు శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించి, బహుమతి అందించిన జిల్లా ఎస్పీ నితికాపంత్ కాగజ్ నగర్ ప్రాంతానికి చెందిన అన్నారావు 2003 లో స్వీపర్ గా, తర్వాత రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, తదుపరి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ చిత్తరంజన్, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, ఏ.వో భక్త ప్రహ్లాద్, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జంతువు,గో మాంసం అమ్మడం

**,ఎగుమతుల నిషేధం తీసుకురావొచ్చు కదా - ఆకునూరి మురళి,ఐఏఎస్ రిటైర్డ్**

**ట్విట్టర్ వేదికగా సూచనలు చేసిన ఆకునూరి మురళి**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 30:**
మీ వైపు(ముస్లీములు) నుండి ఇట్లాంటి ప్రతిపాదన రావడం మంచి పరిణామం.మరి అధికార పార్టీ బీజేపీ ఇలాంటి చట్టం (జాతీయ జంతువు,గో మాంసం అమ్మడం,ఎగుమతుల నిషేధం) తీసుకురావొచ్చు కదా.ఇలాంటిదే మైక్ లో రోజు నమాజ్ (ఇబ్బంది) ను కూడా ఆపేస్తే బెటర్.దీని వలన అందరికి ఇబ్బందులు ముసలి వాళ్లకు,రోగులకు,చంటి పిల్లలకు చాలా ఇబ్బంది. హిందువులు కూడా గుడులలో రకరకాల పండగలప్పుడు వేడుకల పేరు మీద అర్ధరాత్రి వరకు మైకుల ద్వారా పాటలు పెట్టడం కూడా అందరికి ఇబ్బంది. అక్కడక్కడా చర్చీలు కూడా మైకులు మొదలు పెట్టింద్రు. ఇవ్వన్నీ కూడా ఆపేస్తే ఒక మంచి సమాజం ను నిర్మించినట్టు అవుతుంది.మూడు మతాల పెద్దలు కూర్చొని ఈ విషయాల మీద మాట్లాడుకొని ప్రభుత్వాలకు ప్రతిపాదనలు ఇస్తే సమాజం లో మంచి సామరస్య వాతావరణం నెలకొల్పవచ్చు.లేకపోతే రాజకీయ స్వార్థపరులు మతాలను తమ తమ రాజకీయాలకు వాడుకోడం ఇలాగే నడుస్తుంది .దాని ద్వారా సమాజం నాశనం కావడానికి దారి తీస్తుంది.

## మంచెర్ల నాగేశ్వరరావు కుమార్తె పుష్పాలంకరణ వేడుకకు హాజరైన తోటకూరి శ్రీకాంత్ గౌడ్



**ములుగు జిల్లా మే30మీడియా టుడే)** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ మంచెర్ల నాగేశ్వరరావు గారి కుమార్తె పుష్పాలంకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యానికి బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధువుకు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.బీసీ సమాజ అభ్యున్నతికి నాగేశ్వరరావు సేవలు అభినందనీయంఈ సందర్భంగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, బీసీ సమాజ శ్రేయస్సు మరియు అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మంచెర్ల నాగేశ్వరరావు గారి సేవలను కొనియాడారు. సమాజ హితం కోసం, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే కుటుంబాలకు ప్రజల ఆదరణ, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఉజ్వల భవిష్యత్తు కలగాలని ఆకాంక్షపుష్పాలంకరణ కార్యక్రమం ఇంత వైభవంగా జరగడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నాగేశ్వరరావు గారి కుమార్తెకు ఆయురారోగ్యాలు, ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ఉజ్వలమైన భవిష్యత్తు కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను కలిసి అభినందనలు తెలిపారు.పెద్ద సంఖ్యలో హాజరైన ప్రముఖులుఈ వేడుకలో బీసీ యూత్ అధ్యక్షులు జింక వేణు, బక్కి నవీన్, పలువురు బీసీ సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాగేశ్వరరావు గారి అభిమానులు మరియు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## SIR అవసరం ఏమిట? - సీఈఓ తెలంగాణ




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 30:** ఎన్నికల నిర్వహణలో ఓటరు జాబితా సమగ్రతను కాపాడటం అత్యంత ముఖ్యమైనది.2002 వరకు SIR ఒక సాధారణ ప్రక్రియగా నిర్వహించబడింది. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియే SIRసరైన ఓటరు జాబితా --- బలమైన ప్రజాస్వామ్యానికి పునాది.20 సంవత్సరాల తరువాత సమగ్ర ధృవీకరణ అవసరం ఏర్పడిన కారణాలు:??ఓటరు జాబితాలలో గణనీయమైన మార్పులుపునరావృత నమోదుల అవకాశం పెరగడం కారణంగావేగవంతమైన పట్టణీకరణ??విద్య మరియు ఉపాధి కోసం తరచుగా వలసలుఓటరు జాబితాల నాణ్యతపై రాజకీయ పార్టీలు పలు సందేహాలు వ్యక్తం చేయడంమరణించిన / డూప్లికేట్ / అర్హతలేని ఓటర్లను తొలగించడం

## ఖమ్మంలో ప్రారంభమైన భారతదేశపు అతిపెద్ద ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ స్టోర్ 'లాడియా' 7వ షోరూమ్




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్న లాడియా (లాడియా ) సంస్థ ఖమ్మంలో తన ఏడో స్టోర్‌ను ఘనంగా ప్రారంభించింది. "డైమండ్స్ అందరికీ" అనే లక్ష్యంతో, వినూత్నత, విశ్వసనీయత మరియు కస్టమర్-ఫస్ట్ విధానంతో ముందుకు సాగుతున్న లాడియా, ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ ప్రపంచాన్ని కొత్త దిశగా తీసుకెళ్తోంది.ఖమ్మంలోని ఈ నూతన స్టోర్‌ను ప్రముఖ నటి నేహా శెట్టి అట్టహాసంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన లాడియా డైరెక్టర్ అఖిల్ వేములూరి మాట్లాడుతూ,"ల్యాబ్-గ్రోన్ డైమండ్ రంగంలో భారత్ విశేష పురోగతి సాధించింది. ఈ రంగంలో మరిన్ని వినూత్న ఆలోచనలను అందిస్తూ ఆ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి లాడియా కట్టుబడి ఉంది. తెలంగాణలోని ప్రముఖ జ్యువెలరీ కేంద్రం ఖమ్మంలో మా ఏడో స్టోర్‌ను ప్రారంభించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది" అని తెలిపారు.ల్యాబ్-గ్రోన్ డైమండ్లు పేరుకు తగ్గట్టుగానే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నైపుణ్యం కలిగిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు ప్రయోగశాలల్లో తయారు చేస్తారు. ఇవి సహజ వజ్రాల మాదిరిగానే రిఫ్రాక్టివ్ ఇండెక్స్, ఆప్టికల్ లక్షణాలను కలిగి ఉంటాయి. సహజ వజ్రాలకు ఉపయోగించే అదే కలర్, క్లారిటీ ప్రమాణాలతో వీటిని కూడా గ్రేడ్ చేస్తారు.లాడియాలో బంగారు ఆభరణాలతో రూపొందించిన డైమండ్స్ మరియు సాలిటైర్స్ విస్తృత శ్రేణిలో అందుబాటులో ఉన్నాయి. హారాలు, వడ్డాణాలు, నెక్లెస్‌లు, గాజులు, పెండెంట్లు, బ్రేస్‌లెట్లు, చెవిపోగులు, జుంకాలు, ఉంగరాలు మరియు ప్రత్యేక ల్యాబ్-గ్రోన్ పోల్కీలు వినియోగదారులకు లభ్యమవుతాయి.అలాగే లాడియా ప్రత్యేక కస్టమైజేషన్ సదుపాయాన్ని అందిస్తోంది. వినియోగదారులు తమకు నచ్చిన డిజైన్‌ను స్వయంగా రూపొందించుకోవచ్చు. ఆభరణం రూపకల్పన ప్రక్రియలో ప్రతి దశలో భాగస్వామ్యం కావచ్చు. అంతేకాకుండా, డైమండ్ గ్రేడింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఇజి ఐ (ఇంటర్నేషనల్ గేమలోజికల్ ఇన్స్టిట్యూట్ ) నుంచి ధృవీకరణ పత్రాలు కూడా అందిస్తారు.లాడియా సంస్థ 24 క్యారెట్ల పాత బంగారంపై ఫుల్ వాల్యూ గోల్డ్ ఎక్స్ఛేంజ్ సదుపాయాన్ని కూడా కల్పిస్తోంది. పాత బంగారాన్ని ఇచ్చి నూతన డిజైన్ల జ్యువెలరీని పొందవచ్చు.డైమండ్ ధరలు ప్రతి క్యారెట్‌కు రూ.24,999 (ఇఫ్ -వి వి సి ) నుంచి ప్రారంభమవుతాయి. విభిన్నమైన ప్రత్యేక కలెక్షన్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.ప్రారంభోత్సవం సందర్భంగా లాడియా ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. 2026 మే 30 నుంచి జూన్ 14 వరకు:సాలిటైర్ డైమండ్స్‌పై ఫ్లాట్ 25% డిస్కౌంట్డైమండ్స్ మరియు మేకింగ్ ఛార్జీలపై ఫ్లాట్ 15% డిస్కౌంట్జీరో వేస్టేజ్ ఆఫర్ఈ ప్రత్యేక ఆఫర్లతో ఖమ్మం ప్రజలకు అత్యుత్తమ ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీని మరింత అందుబాటు ధరల్లో అందించనున్నట్లు లాడియా సంస్థ వెల్లడించింది.

## గ్రామ దీపికల సమ్మెకు సిపిఎం మద్దతు

**-గ్రామ దీపికల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి.**


**-సిపిఎం వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
గ్రామ దీపికల న్యాయమైన సమస్యలు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా, సి సి లు గా పదోన్నతి పలు సమస్యలను పరిష్కరించాలని సిపిఎం వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ దీపికల పలు సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ గ్రామ దీపికలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి. శనివారం గ్రామదీపికల దీక్షా శిబిరాన్ని సిపిఎం వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు తోట నాగేశ్వరరావు సందర్శించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే గ్రామ దీపికల, ఆశా వర్కర్ల కు కనీస వేతనం ఉద్యోగ భద్రత పలు సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు జరపలేదని ఆయన విమర్శించారు. గ్రామ దీపికల న్యాయమైన సమస్యలను ప్రభుత్వ వెంటనే పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివో యూనియన్ అధ్యక్షురాలు పద్మావతి, ఉపాధ్యక్షురాలు భవిత, మంజుల, షహనాజ్ బే గం, మణి, స్రవంతి, భాగ్యలక్ష్మి, మల్లేశ్వరి, స్వర్ణలత, అంజలి తదితరులు ఉన్నారు.

## పిల్లల ప్రాణాలు గొప్పవా? లేక 179 సంవత్సరాల చరిత్ర గొప్పదా?

**అనూరాధ రావు - బాలల హక్కుల సంఘం**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 30:**
179 ఏళ్లుగా చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నాం,ఇది సంప్రదాయం అని చెప్పుతున్నారు బత్తిన ఫ్యామిలీ.ఇది ఎక్కడ శాస్త్రీయంగా నిరూపించని ప్రసాదం.దీనిలో ఎలాంటి ఔషధ గుణాలు లేవని నిరూపించింది బాలల హక్కుల సంఘం.2013లో- గతంలో దీన్ని చేప మందు అని చేప్పవారు,బాలల హక్కుల సంఘం 2013లో లోకాయుక్త దృష్టికి తీసుకు వచ్చింది.దీనిలో ఎలాంటి మందు / ఔషధం లేదు కేవలం పిండి,పసుపు,నూనె మాత్రమే ఉంది అని లాబరెటరీ పరీక్షల ద్వారా నిరూపించింది.దీన్ని మందు అనకూడదు ప్రసాదం అనాలి అని జస్టిస్ సుభాషణ్ రెడ్డి గారు తీర్పు ఇచ్చారు.పిల్లలకు ఔనా సూచించిన మందులనే వాడాలి.పిల్లలపై ప్రయోగాలు చేసే అధికారం ఎవ్వరికి లేదు.ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన విషయం.లాలాజలం ద్వారా ఎన్ని రకాల అంటు వ్యాధులు వస్తాయో తెలుసా? ఒకరి నోట్లో పెట్టిన చేయి,ఇంకొకరి నోట్లో పెట్టడం వల్ల అనేక అంటు వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. చేపమింగడం చిన్న పిల్లలకు చాలా కష్టం.ఒక్కోసారి శ్వాస ఆగిపోవచ్చు గొంతులో చేప అడ్డుపడి.ప్రతి తల్లి తండ్రి ఆలోచించాల్సిన విషయం.ఇంత వరకు ఆస్తమా తగ్గిన వాళ్లు ఎవరైనా ఉన్నారా? అంటే ఎలాంటి ఇతర ఔషధాలు వాడకుండా, ఒక్క ఫిష్ ప్రసాదం తీసుకుని ఆస్తమా తగ్గిన వారు ఉన్నారా?చేపలోని మెర్క్యూరీ, మెటల్స్ చిన్న పిల్లల నాడి వ్యవస్థ పైనా,కిడ్నీ ప్రభావం చూపెడతాయి.పిల్లలకు ఫిష్ ప్రసాదం వేయడం పూర్తిగా నిషేదించాలి.బత్తిన సోదరులు సైంటిఫిక్గా నిరూపణ చెయ్యాలి.ప్రభుత్వం మూఢనమ్మకాలను ప్రచారం చేయడం,ప్రోత్సహించడం కరెక్ట్ కాదు.బత్తిన సోదరులు పంపిణీ చేసే ఈ అశాస్త్రీయ ప్రసాదం కోసం ఆరెంజ్మెంట్స్ ఆపేయాలి అని బాలల హక్కుల సంఘం డిమాండ్.

## ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజం

**జిల్లా పోలీసు శాఖకు వారు అందించిన సేవలు మరువలేనివి.**

**పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ అంజిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వీరప్పలను**

**ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్.**




**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో,మే 30.**
జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ఎస్ఐ అంజిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వీరప్పలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అంజిరెడ్డి ఎస్ఐ 1989 సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్గా నియామకమై, ఉమ్మడి జిల్లాలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ధైర్యసాహసాలతో విధులు నిర్వహించారని అన్నారు. జిల్లా క్రైమ్ రికార్డు బ్రాంచ్‌లో సుదీర్ఘకాలం సేవలందించి, సర్వీస్ మొత్తంలో ఎలాంటి ప్రతికూల రిమార్క్ లేకుండా అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ సబ్-ఇన్‌స్పెక్టర్ స్థాయికి ఎదగడం వారి సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు.వీరప్ప హెడ్ కానిస్టేబుల్ 1993 సంవత్సరంలో ఆర్మ్డ్ రిజర్వ్ సివిల్ పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరి, ఉమ్మడి మెదక్ జిల్లాలో సాధారణ విధులు నిర్వహిస్తూ తనకు కేటాయించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించారని అన్నారు. సర్వీస్ మొత్తంలో ఎలాంటి ప్రతికూల రిమార్క్ లేకుండా హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందడం వారి నిబద్ధతకు నిదర్శనమని వారి సేవలను కొనియాడారు.అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, క్రమశిక్షణకు మారుపేరైన పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ, సుదీర్ఘ సర్వీసులో ఎలాంటి ప్రతికూల రిమార్క్ లేకుండా అధికారుల మన్ననలు పొందడం అభినందనీయమని అన్నారు.రిటైర్మెంట్ అనంతరం వారికి ఆయురారోగ్యాలు కలిగి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షిస్తూ, పోలీసు శాఖ తరపున వారికి మరియు వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్ఐ సురేష్, డీసీఆర్బీ ఎస్ఐ కావేరి, పోలీసు సిబ్బంది, పదవీ విరమణ పొందుతున్న అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ నిధుల నేరుగా బదిలీ

**సీఎం రేవంత్, మంత్రి సీతక్క చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం**

**ముఖ్య అతిథిగా హాజరైన పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి**

**ములుగు జిల్లా వెంకటాపురం (రామప్ప) మండలశీ మే30 (మీడియా టుడే)**

కేంద్రంలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో సంబరాలువెంకటాపూర్ (రామప్ప)గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. డైరెక్ట్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ టు పంచాయతీస్ (జనరల్ ఫండ్) విధానాన్ని ప్రవేశపెట్టినందుకు కృతజ్ఞతగా శనివారం వెంకటాపూర్ మండల కేంద్రంలో అన్ని గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కల చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ నిర్ణయంపై హర్షంగతంలో గ్రామ పంచాయతీ నిధులను ఎస్‌టీఓ (ఝూ) ద్వారా పొందడంలో ప్రజాప్రతినిధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని ఈ సందర్భంగా నేతలు గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జనరల్ ఫండ్‌ను నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేసేలా జీవో జారీ చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. దీనివల్ల కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్‌లు డైరెక్ట్ చెక్ ద్వారా నిధులు డ్రా చేసుకుని, గ్రామాల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా అభివృద్ధి పనులు




వేగవంతం చేయడానికి వీలవుతుందని స్పష్టం చేశారు. ములుగు నియోజకవర్గం తరఫున కృతజ్ఞతలుముఖ్య అతిథి బైరెడ్డి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల స్వయం సమృద్ధికి, త్వరితగతిన అభివృద్ధి పనులు జరగడానికి ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ములుగు నియోజకవర్గ ప్రజాప్రతినిధుల తరఫున, మండల సర్పంచ్‌ల అందరి తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. భారీగా తరలివచ్చిన నాయకులుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ (చీూఖ×) జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి ముఖ్య భూమిక పోషించారు. వీరితో పాటు ములుగు జిల్లా మరియు వెంకటాపూర్ మండల సీనియర్ నాయకులు, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయాల్లో నిలదొక్కుకోవాలంటే రెండోసారి గెలుపే కీలకం

**ఎమ్మెల్యే రోహిత్‌కు జగ్గారెడ్డి కీలక సూచనలు**

**గాంధీ భవన్‌లో మైనంపల్లి హన్మంతరావు, రోహిత్‌తో భేటీ**



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో,మే 29**

రాజకీయాల్లో దీర్ఘకాలికంగా నిలదొక్కుకోవాలంటే రెండోసారి ఎమ్మెల్యేగా గెలవడం అత్యంత కీలకమని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం గాంధీ భవన్‌లో అనుకోకుండా మాజీ మంత్రి మైనంపల్లి హన్మంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌లతో జగ్గారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌కు రాజకీయ భవిష్యత్‌కు సంబంధించిన పలు సూచనలు చేసినట్లు తెలిసింది. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలవడం ఒక విజయమైతే, రెండోసారి ప్రజల తీర్పుతో గెలవడం నాయకుడి సామర్థ్యానికి నిదర్శనమని జగ్గారెడ్డి పేర్కొన్నారు. మొదటి గెలుపును పక్కనబెట్టి, రెండోసారి పోటీనే మొదటి ఎన్నికగా భావించి మరింత కసితో ప్రజల్లో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండి, నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రెండోసారి గెలుపు సాధిస్తే రాజకీయ జీవితంలో అదే పెద్ద మలుపుగా మారుతుందని, భవిష్యత్‌లో మరిన్ని అవకాశాలకు అది పునాదిగా నిలుస్తుందని జగ్గారెడ్డి అభిప్రాయపడ్డారు. నాయకుడు ఎల్లప్పుడూ భవిష్యత్ రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే విజయానికి అసలైన మార్గమని సూచించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్యే రోహిత్‌తో జగ్గారెడ్డి స్నేహపూర్వకంగా ముచ్చటించారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్, జగ్గారెడ్డిని ఒకరోజు తమ నివాసానికి రావాలని ఆహ్వానించినట్లు సమాచారం. గాంధీ భవన్‌లో జరిగిన ఈ భేటీ కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

# కూరగాయలు, పండ్లు, చికెన్ సరఫరాకు టెండర్ల ఆహ్వానం.



**భద్రాచలం ,మే30( మీడియా టుడే):** 2026-27 విద్యా సంవత్సరానికి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థలకు కూరగాయలు, అరటిపండ్లు, స్కిన్‌లెస్ చికెన్ సరఫరా కోసం ఆసక్తి గల సరఫరాదారుల నుంచి సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, టెండర్ ఫారాలను మే 31 నుంచి జూన్ 5 వరకు ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడీఏ భద్రాచలం కార్యాలయంలో పొందవచ్చన్నారు. టెండర్ ఫారం ధర రూ. 2,000 కాగా, డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. కూరగాయలు, పండ్లు, స్కిన్‌లెస్ చికెన్ సరఫరా విభాగాలకు ఒక్కో విభాగానికి రూ. 50,000 చొప్పున ధారావత్తు సొమ్ము (జువీణ) డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో టెండర్‌తో పాటు సమర్పించాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సరఫరాదారులకు ధారావత్తు డిపాజిట్‌లో 20 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. పాన్ కార్డు, టిన్/జీఎస్టీ నమోదు, స్వంత దుకాణం, బ్యాంకు ఖాతా కలిగి ఉమ్మడి భద్రాద్రి జిల్లాకు చెందిన వారు మాత్రమే టెండర్లలో పాల్గొనడానికి అర్హులని పేర్కొన్నారు. జూన్ 5 సాయంత్రం 5 గంటల వరకు టెండర్లు స్వీకరిస్తారని, జూన్ 6 ఉదయం 11 గంటలకు టెండర్లను తెరిచి ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి తుది నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత



**కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే30( మీడియా టుడే ):** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లాలోని కెరమెరి మండలం కొఠారి కొత్తగూడ గ్రామానికి జూన్ 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, గృహ నిర్మాణ శాఖ పి.డి. ప్రకాష్ రావు లతో కలిసి ఏర్పాట్లతో పాటు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహప్రవేశాలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను చక్కగా అలంకరించాలని, గ్రామస్తులతో సహ పంక్తి భోజనంతో పాటు లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం ఉన్నందున సమావేశ వేదిక వద్ద పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. హెలిప్యాడ్ నుండి గ్రామంలో వచ్చే దారిలో స్వాగత తోరణాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని, పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులకు ఘనంగా స్వాగతం పలికేలా అధికారులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప పరిపాలన దక్షుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**సుల్తాన్పూర్ లో 10 లక్షల రూపాయల సొంత నిధులతో శివాజీ విగ్రహావిష్కరణ**



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 30 :** నేటి యువతరానికి స్ఫూర్తి ప్రదాత అయిన చత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప పరిపాలనదక్షుడని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామంలో 10 లక్షల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని శుక్రవారం సాయంత్రం వేలాది మంది ప్రజల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...శివాజీ మహారాజ్ గొప్ప పోరాటయోధుడు గానే కాకుండా గొప్ప పరిపాలనాదక్షుడుగా పేరు పొందారని అన్నారు. చరిత్రలో గొప్ప నాయకులుగా కీర్తించబడ్డ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. వారి చరిత్రను, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను నేటి తరానికి తెలియజేయడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో శివాజీ విగ్రహాల ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. యువత పెడదారి పట్టకుండా దేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ సర్పంచులు పట్నం రాజు, భాస్కర్ గౌడ్, పాండు, సీనియర్ నాయకులు మల్లేష్, శ్రీకాంత్, శివాజీ మహారాజ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గణేష్, గ్రామ పుర ప్రముఖులు, యువత పాల్గొన్నారు.

# వర్షాకాలం ముందస్తు చర్యలు

**అసిఫాబాద్‌లో ముమ్మరంగా డ్రైనేజీల క్లీనింగ్‌లి**

**మురికి కాలువలను పరిశుభ్రం చేయించిన**

**మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్**

**ప్రజలు సహకరించాలని పిలుపు**



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే30( మీడియా టుడే ):** త్వరలో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో అసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ముందస్తు చర్యలు ముమ్మరమయ్యాయి. ఇందులో భాగంగా శనివారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు కంచుకోట ప్రాంతంలో మురికి కాలువలను (డ్రైనేజీలను) జెసిబి యంత్రం ద్వారా మున్సిపల్ సిబ్బందితో కలిసి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పట్టణంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకే ఈ ముందస్తు పారిశుధ్య చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వర్షాలు పడేలోపే పట్టణంలోని ప్రధాన డ్రైనేజీలను, సైడ్ కాలువలను పూర్తిగా పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది ఎంత శ్రమించినా ప్రజల సహకారం లేకపోతే ఫలితం ఉండదని , ఎవరూ కూడా మురికి కాలువలలో, సైడ్ డ్రైనేజీలలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్లు వేయకూడదని వారు తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలంతా మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు సాయి శ్రావణ్, మున్సిపల్ అధికారులు, వార్డు పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభ ఏర్పాటును పరిశీలించిన ఎస్పీలు నితికా పంత్, అఖిల్ మహాజన్



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే30 ( మీడియా టుడే ):** కెరమెరి మండలం కొఠారి గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తగూడలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీలు నితికా పంత్, అఖిల్ మహాజన్ తో కలిసి పర్యటన స్థలాన్ని సందర్శించారు. ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. పర్యటన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## నేడు శాతవాహన విశ్వవిద్యాలయం నిర్వహించే తెలంగాణ శారీరక విద్య ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2026 (TG PECET-2026) ప్రారంభం




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 30 :** కరీంన గర్ శాతవాహన యూని ర్సిటీ స్పోర్ట్ మైదానం లో ఆదివారం ఉదయం 6:30 గంటలకు ప్రారంభమయ్యే తెలంగాణ శారీరక విద్య కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్ష టి జి పి ఈ సెట్ 2026 ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి, సెక్రటరీ ఆచార్య శ్రీరామ్ వెంకటేష్, శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్, కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, ఓ ఎస్ డి టు వి సి డా. హరికాంత్, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ, డా.నజిముద్దీన్ మునవర్ ఇతర అతిధులు పాల్గొంటారని విశ్వవిద్యాలయం కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి మీడియా ప్రతినిధులందరూ హాజరై, విస్తృత ప్రచారం కల్పించవలసిందిగా సాదరంగా ఆహ్వానిస్తున్నామని ఆ ప్రకటన లో తెలిపారు.

మీడియా టుడే


# ధాన్యం కొనుగోళ్లలో క్షేత్రస్థాయి పరిశీలన తెలుసుకోవాలి

**పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్**

**రైతు భరోసా, కౌలు రైతుల సాయంపై ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి.**



**ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం మే30(మీడియా టుడే)**
సన్నవడ్ల బోనస్ పరిమితుల వల్ల సగటు రైతు నష్టపోతున్న మాట వాస్తవం కాదా?కొనుగోలు కేంద్రాల్లో మిల్లింగ్ కటింగ్స్ వల్ల రైతులు ఆవేదన చెందుతున్నారు..బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారి తనిఖీల నేపథ్యంలోనే యంత్రాంగంలో కదలిక వచ్చింది.రాజకీయ విమర్శలు పక్కన పెట్టి, రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరించాలని డిమాండ్.ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఏటూరునాగారం మండల కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్ గారు స్పందించారు. అధికార పక్షం చెప్తున్న మాటలకు, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉందని ఆయన పేర్కొన్నారు. నిన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు ప్రెస్ మీట్ ద్వారా కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేశారు వడ్లు ఒకటి రెండు రోజుల్లో తరలించకపోతే ధర్నా చేస్తానని ప్రకటించిన తర్వాతే, క్షేత్రస్థాయిలో యంత్రాంగం కదలిక లోనికి వచ్చిందని, దీన్ని కాంగ్రెస్ నాయకులు గమనించాలని కోరారు.ఈ సందర్భంగా అశోక్ గౌడ్ గారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా నెరవేర్చలేకపోయిందని గుర్తుచేశారు.ఎకరాకు ?15,000 ఇస్తామన్న రైతు భరోసా పెట్టుబడి సాయం ఇప్పటికీ అందలేదుకౌలు రైతులకు అందిస్తామన్న ఆర్థిక సాయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు.అన్ని రకాల వడ్లకు ?500 బోనస్ ఇస్తామని చెప్పి, కేవలం ఒక్క పంటకే అది కూడా సన్న వడ్లకే ఇస్తున్నారు ఇప్పుడు కేవలం కొన్ని రకాల పంటలకే పరిమితం చేయడం వల్ల సామాన్య రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదు. ఈ నిబంధనల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మిల్లర్ల కటింగ్స్‌పై బహిరంగ చర్చకు సిద్ధంధాన్యం కొనుగోళ్లు ఎలాంటి ఆలస్యం లేకుండా సాగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు చెప్పడం వాస్తవం కాదన్నారు. ఐకేపీ కేంద్రాల వద్ద రైతులు రోజుల తరబడి నిద్రలు కాస్తూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు కేంద్రాల్లో ధాన్యం సజావుగా కొనుగోలు అవుతోందని భావిస్తే.. కాంగ్రెస్ నాయకులను నేను స్వయంగా ఆహ్వానిస్తున్నాను. నేనే ప్రత్యేకంగా ఒక వాహనాన్ని ఏర్పాటు చేస్తాను. క్వింటాకు 5 నుండి 6 కిలోల వరకు ధాన్యం కటింగ్ అవుతూ నష్టపోతున్న రైతుల దగ్గరకు మనం కలిసి వెళ్దాం. అక్కడ రైతులు పడుతున్న ఇబ్బందులను నేరుగా చూసి మాట్లాడుకుందాం అని అశోక్ గౌడ్ గారు సవాల్ విసిరారురాజకీయాలు వద్దు రైతులకు న్యాయం చేయండి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ రైతుల పక్షానే ఉంటుందని, రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే దాన్ని దుష్ప్రచారంగా చిత్రీకరించడం తగదని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. ఇప్పటికైనా అపోహలు, రాజకీయ విమర్శలు పక్కన పెట్టి, కొనుగోలు కేంద్రాల్లో తరుగు లేకుండా, ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులకు సకాలంలో డబ్బులు అందేలా చూడాలని కూనూరు అశోక్ గౌడ్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి: సీపీ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 30(మీడియా టుడే )**
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు,వారెంట్ల అమలు,పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు.ఇప్పటివరకు నమోదైన కేసులు,పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై సీపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సీపీ మాట్లాడుతూ, కమిషనరేట్ పరిధిలో నమోదవుతున్న కేసుల దర్యాప్తులో ఎలాంటి రాజీ పడకుండా పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.2025 సంవత్సరానికి ముందు నమోదై దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు .మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో విచారణ,అరెస్టులు, సాక్ష్యాల సేకరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ప్రాపర్టీ,బాడిలీ అఫెన్స్ కేసుల దర్యాప్తును పారదర్శకంగా, చట్టబద్ధంగా నిర్వహించాలని తెలిపారు.గ్రేవ్ కేసుల పురోగతిని డీసీపీలు, అదనపు డీసీపీలు వారానికి ఒకసారి సమీక్షించాలని ఆదేశించారు.ఆర్థిక నేరాల కేసుల్లో చట్టప్రకారం నిందితులకు సంబంధించిన ఆస్తులను జప్తు చేసే చర్యలు తీసుకోవాలని సూచించారు. కిడ్నాపింగ్,మిస్సింగ్ కేసుల్లో బాధితులను గుర్తించడంలో జాప్యం జరగకుండా చర్యలు చేపట్టాలని,అలాంటి కేసుల్లో ఆలస్యం ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని దెబ్బతీసే అవకాశం ఉందన్నారు. ఎన్‌డీపీఎస్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలను గౌరవ న్యాయస్థానం అనుమతితో త్వరితగతిన నిర్వీర్యం చేయాలని సూచించారు.సైబర్ క్రైమ్,ఎన్‌డీపీఎస్ కేసుల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్థులు ఉన్నట్లయితే వారిని పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి, కన్విక్షన్ శాతం పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాల్లో భాగంగా అక్రమ ఇసుక రవాణా, గుడుంబా తయారీ, పేకాట తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే గుట్కా విక్రయాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి,వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని, ప్రజల నుంచి నేరుగా అందే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు.సీపీ కార్యాలయం ద్వారా వచ్చే ఫిర్యాదులపై కూడా వేగంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించే అధికారులను సహించేది లేదని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది విధిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించాలని, విధి నిర్వహణలో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. కార్యాలయాలు,విధి నిర్వహణ ప్రాంతాల్లో హెల్మెట్ లేకుండా ఎవరికీ అనుమతి ఇవ్వవద్దని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి, అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,సీఐలు, ఇన్‌స్పెక్టర్లు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులు ఇన్సూరెన్స్ కార్డులు చేయించుకోవాలి



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మే30**
శంషాబాద్ మండల కేంద్రంలోని ఈరోజు భవన నిర్మాణ సంఘం రాష్ట్ర నాయకుడు నర్రా గిరి కార్మికులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నర్రాగిరి మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు అందరూ ప్రభుత్వం నుంచి ఇచ్చేటువంటి ఇన్సూరెన్స్ కార్మికులు అందరూ చేయించుకోవాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులు పనిచేస్తున్న సందర్భంలో ప్రమాదం జరిగి మరణిస్తే ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ప్రభుత్వ సంక్షేమ బోర్డు నుండి ఆ యొక్క ఆర్థిక సాయం అందుతుంది. కార్మికులు అనారోగ్యంతో సహజ మరణం చెందుతే 2 లక్షల రూపాయలు, కార్మికులు పనిచేస్తున్న సందర్భంలో కానీ ఏదైనా ప్రమాదం జరిగి అంగవైకల్యం చెందుతే 5 లక్షల రూపాయలు, కార్మికుల పిల్లల పెళ్లిళ్ల కోసం వివాహ ప్రోత్సాహం 30 వేల రూపాయలు, మహిళా కార్మికులు ప్రసూతి సహాయం 30 వేల రూపాయలు, కార్మికులు ప్రమాదం జరిగి హాస్పిటల్ లో వైద్య చికిత్స చేసుకునే సమయంలో చికిత్స సహాయం రోజుకు 300 రూపాయలు, కార్మికులు మరణిస్తే 30 వేల రూపాయలు ఈ యొక్క సౌకర్యాలని కార్మికులందరూ ప్రభుత్వం నుండి ఇచ్చేటువంటి ఇన్సూరెన్స్ కార్డులను చేయించుకోవాలని కోరడం జరిగింది. ప్రభుత్వ నుండి వచ్చినటువంటి ప్రతి పథకాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రాజు, నాయక్ తదితరులు పాల్గొన్నారు

# గూడూరు మండలంలో 5 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులకు అనుమతి

**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా మే 30)**
తెలంగాణ ప్రభుత్వం 2026-2027 విద్యా సంవత్సరానికి గాను గూడూరు మండల వ్యాప్తంగా ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించేందుకు అనుమతి మంజూరు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఆడపు సుజాత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల భారాన్ని తగ్గించడం మరియు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లను పెంచడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మండలంలో అనుమతి పొందిన పాఠశాలలు జడ్.పి.హెచ్.ఎస్ పొనుగోడు, ఎంపీయుపిఎస్ అప్పరాజుపల్లి, ఎంపీ యుపిఎస్ కొల్లాపూర్, ఎంపీ యుపిఎస్ రాజన్‌పల్లి, ఎంపీపీ ఎస్ గూడూరు అని తెలిపారు.ప్రీ-ప్రైమరీ తరగతులకు 3 నుండి 5 సంవత్సరాల మధ్య వయస్సు గల చిన్నారులు అర్హులని, వారికి ఆహ్లాదకరమైన మరియు



ఆకర్షణీయమైన వాతావరణం కల్పించేలా పాఠశాలలను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. కేవలం పాఠ్యబోధనకే పరిమితం కాకుండా ఆటలు, పాటల ద్వారా విద్యాబోధన చేసే విధంగా పాఠ్యాంశాలను రూపొందించాలని ఉపాధ్యాయులకు సూచించినట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని మండలంలోని తల్లిదండ్రులందరూ సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి కోరారు.

# అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

**ఉద్యోగ విరమణ కాదు ఆరోగ్య రిత్య విరమణ**

**ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు**

**మారుమూల ప్రాంతాల్లో ఉద్యోగం చేయడం అదృష్టంగా భావించాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి.**



**ములుగు జిల్లా మే30 ( మీడియా టుడే)**
మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహించడం అదృష్టంగా భావించాలని, ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ కాదని ఆరోగ్యరీత్యా విరమణ అని జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మామిడాల ప్రకాష్ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా వీడ్కోలు సమావేశం లో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ 61 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అనంతరం జిల్లా స్థాయి నుండి అటెండర్ స్థాయి వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ పొందాల్సి ఉంటుందని, పదవీ విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. గతంలో పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు కొంతమేరకే లబ్ధి పొందే అవకాశం ఉండేదని నేడు పలు రకాలుగా లబ్ధి పొందే అవకాశం లభించిందని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా అధికారి వరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయమని, అవే ప్రభుత్వ ఉద్యోగికి గౌరవం సంతృప్తి ఇస్తుందని అన్నారు. అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని అన్నారు. పదవి విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి నిజమైన జీవితం ప్రారంభమవుతుందని, ఆరోగ్యం ఐశ్వర్యం జీవితంలో ముఖ్యమైన అని అన్నారు. క్రింది స్థాయి ఉద్యోగం నుండి ఉన్నత స్థాయి ఉద్యోగం పొందడానికి ఉద్యోగం చేసే సేవలే గుర్తింపునిస్తాయని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కష్టంతో ఇష్టంగా ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు వారి జీవితాలు ఆరోగ్యకరంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1 న డిమాండ్స్ డే పాటిద్దాం

**టిఎస్ఆర్ టి సి -ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం లో విలీనం చేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని,విలీనం ప్రక్రియ లో రిజిస్టర్డ్ కార్మిక సంఘాల కు ప్రాతినిద్యం కల్పించాలని, కార్మికులకు ఎటువంటి నష్టం లేకుండా విలీనం ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలనీ తదితర డిమాండ్స్ వెంటనే పరిష్కారం చేయాలని “2026 జూన్ 1 న డిమాండ్స్ డే” పాటించాలని, ఆ రోజు ఉదయం నుండి డ్యూటీ కీ వెళ్లే కార్మికులు ముద్రించిన డిమాండ్ బ్యాడ్జెస్ ను ధరించి విధులకు హాజరు కావాలని టి ఎస్ ఆర్ టి సి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చింది. 29/05/2026 రాత్రి టి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్. వీరాంజనేయులు అధ్యక్షతన ఆన్లైన్ లో జరిగింది.సమావేశం లో ఆర్టీసీ లో ప్రస్తుత పరిస్థితుల గురించి, యాజమాన్యం తో జరిగిన చర్చలు గురించి సమీక్షించింది . ఆర్టీసీ కార్మికులు ఐక్యంగా చేసిన 3 రోజుల సమ్మె సందర్భంగా ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అలాగే మిగిలిన సమస్యలు పై ఆర్టీసీ యాజమాన్యం చర్చలు జరుపుతుంది అని హామీ ఇచ్చింది. నెల రోజులు కాలం పూర్తి అవుతున్నా విలీనం పై ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు వేయక పోవదాన్ని సమావేశం తీవ్రంగా తప్పు బట్టింది.అలాగే ఆ ర్టీసీ యాజమాన్యం తో జరిగిన చర్చల లో కేవలం 5 సమస్యలు పైనే చర్చ జరిగిందని, మూడు మాత్రమే ఫైనల్ అయ్యాయని, అంగీకరించిన వాటిపై సర్క్యూలర్ రావాల్సి ఉందని, దాంతో పాటు మరో మీటింగ్ ఎపుడు జరుగుతుందో ఇంకా స్పష్థత రాలేదని సమావేశం అభిప్రాయ పడింది. ప్రభుత్వం వెంటనే విలీనం ప్రక్రియ ప్రారంభించాలని,అందు కు అవసరం ఐన అన్ని చర్యలు తీసుకోవాలని, అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాల ను విలీనం కమిటీలో భాగస్వాములను చేయాలని, కార్మికులకు నష్టం జరగకుండా విలీనం క్రమం పూర్తి చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఎస్ డబ్ల్యూ ఎఫ్ అన్ని స్థాయిల కమిటీలు, నాయకులు డిమాండ్స్ డే పిలుపును జయప్రదం చేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సమావేశం పిలుపు ఇచ్చింది. డిమాండ్స్ :విలీన ప్రక్రియను వెంటనేప్రారంభించాలి.కార్మికులకు నష్టం లేకుండా విలీనం చేయాలి. విలీన కమిటీలో అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాలను భాగస్వాములను చేయాలి.రిటైర్డ్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి.ఉద్యోగ భద్రత కల్పించాలి.అలవెన్స్ ల పెంపుదలపై వెంటనే సర్క్యూలర్ విడుదల చేయాలి.జూనియర్ అసిస్టెంటుతో సహా అన్ని రకాల ప్రమోషన్స్ ను వెంటనే ఇవ్వాలి.

## పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మానం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
కమర్షియల్ టాక్స్ శాఖలో ఏ సి టి ఓ గా విశిష్ట సేవలందించి ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్న కొండవీటి లక్ష్మీదేవి ని ఖమ్మంలోని శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీఎన్ జి ఓ స్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, లక్ష్మీదేవి కమర్షియల్ టాక్స్ శాఖలో తన విధులను నిబద్ధత, నిజాయితీ, అంకితభావంతో నిర్వహిస్తూ సహోద్యోగుల మన్ననలు పొందారని అన్నారు. ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణతో, సేవా దృక్పథంతో పనిచేసి శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు మరియు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపడానికి ఇది ఒక కొత్త ఆరంభమని పేర్కొన్నారు. అనంతరం టి ఎన్ జి ఓ స్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జడ్.ఎస్. జయపాల్ , ఇతర యూనియన్ నాయకులతో కలిసి లక్ష్మీదేవిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి కి పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలు, ఆనందం, సుఖసంతోషాలతో నిండి ఉండాలని ఆకాంక్షిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాసవి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైశ్య హాస్టల్ లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం .

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 30 :**
కరీంనగర్ జిల్లా కేంద్రంలో వాసవి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైశ్య హాస్టల్ నందు 2025-26 విద్యా సంవత్సరానికి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇంటర్ మరియు ఇతర కోర్సులు చదువుకునే వైశ్య విద్యార్థులకు ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నా మనీ వైశ్య హాస్టల్ చైర్మన్ కటకం భూమయ్య తెలిపారు . జిల్లా కేంద్రంలో ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న వైశ్య హాస్టల్ లో చేరాలనుకున్న విద్యార్థులు సకాలంలో ప్రవేశములు పొందాలని ఈ సందర్భంగా తెలిపారు . ఈ హాస్టల్లో విద్యార్థులందరికీ ఉచిత వసతి తో పాటు ఉదయం టీ ,టిఫిన్ , మధ్యాహ్నం మరియు రాత్రి భోజన వసతి కూడా కలదని , అలాగే సాయంత్రం నాలుగు గంటలకు టి వసతి కూడా కలిపిస్తున్నామన్నారు. హాస్టల్లో చేరగోరే విద్యార్థులు కటకం భూమయ్య , చైర్మన్ సెల్ నెంబర్ : 98484 11 816 లో సంప్రదించాలని కోరారు. 0

## సుల్తానాబాద్ పట్టణంలో ఘనంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి

**శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు..**

**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 30(మీడియా టుడే )**
సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శనివారం రోజున కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు . ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం నుండి 5 సార్లు శాసనసభ్యులుగా 2 సార్లు మంత్రి గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడ్డారని కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మాత్యులుగా ప్రజలకు, రాష్ట్ర అభివృద్ధి కోసం వారు చేస్తున్న సేవలు అమోఘం అని అన్నారు. పెద్దపెద్ద ఐటి కంపెనీలు, పరిశ్రమలు రాష్ట్రానికి రప్పిస్తూ ఎంతోమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో శ్రీధర్ బాబు కృషిని ఎవరు కాదన లేరన్నారు. శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. దామోదర్ రావు, డిసిసి కార్యదర్శి మోబిన్, సాయిరి మహేందర్, పన్నాల రాములు, డి. శ్రీనివాసరావు, పల్లా సురేష్, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## బాలికల్లో నాయకత్వ లక్షణాలే బలమైన పునాది : కలెక్టర్ అంకిత్.

**- 99 రోజుల కార్యాచరణలో భాగంగా మాక్ పార్లమెంట్ నిర్వహణ**

**- ప్రజాస్వామ్యం, మహిళా హక్కులపై బాలికలకు అవగాహన.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే30(మీడియా టుడే):**
ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా శనివారం ఐడీఓసీ కార్యాలయంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కౌమారదశ బాలికలతో మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్, బాలికలు నిర్వహించిన మాక్ పార్లమెంట్‌ను పరిశీలించి అభినందించారు. మాక్ పార్లమెంట్ ద్వారా పార్లమెంటరీ వ్యవస్థ, చట్టసభల పనితీరు, బిల్లుల ప్రవేశపెట్టడం, చట్టాల రూపకల్పన, ప్రశ్నోత్తరాల సమయం వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత, మహిళా హక్కులు, లింగ సమానత్వం, విద్య ప్రాధాన్యత వంటి అంశాలపై బాలికలు చర్చలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 15 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సు గల బాలికల కోసం 529 స్నేహ గ్రూపులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల తరహాలో ఏర్పాటైన ఈ గ్రూపుల ద్వారా నాయకత్వ లక్షణాలు, సామాజిక చైతన్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పౌర హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎస్పీతో ముఖాముఖి.. సమస్యలపై చర్చ. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో బాలికలు గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, మద్యం వ్యసనాలు, బాల్య వివాహాలు, సోషల్ మీడియా ప్రమాదాలపై ప్రశ్నలు అడిగి అవగాహన పొందారు. చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు బాలల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలన, బాలల రక్షణ చట్టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, అడిషనల్ డి ఆర్ డి ఓ బి.నీలేష్,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సోయం సుజాత,జడ్పీ సీఈఓ , డీఈఓ నాగలక్ష్మి, సీపీఓ సంజీవరావు,డీడబ్ల్యూఓ స్వర్ణ లెనినా,డీపీఎంలు, ఏపీఎంలు, కిషోర బాలికల సంఘాల సభ్యులు, ఇతర సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్ - జూన్ 5 నుంచి పరీక్షలు**

**- 1,399 మంది విద్యార్థులకు నాలుగు కేంద్రాల్లు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే30(మీడియా టుడే):**
జూన్ 5 నుంచి 12 వరకు నిర్వహించనున్న పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను ఎలాంటి లోపాలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1,399 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, సిట్టింగ్ స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, ఫ్యాన్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మరుగుదొడ్లు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని, సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా, భద్రత, రవాణా, వైద్య సేవలు తదితర అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి, పోలీసు శాఖ ప్రతినిధి పి.డి. క్రిస్టఫర్, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ (పరీక్షలు) ఎస్. మాధవరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**

**భానూరులో ఘనంగా ప్రారంభమైన పి పి ఆర్ వాలీబాల్ టోర్నమెంట్..**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 30 :**
నేటి తరం యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. పటాన్ చెరు మండలం భానూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పి పి ఆర్ వాలీబాల్ టోర్నమెంట్ ను శనివారం ఉదయం ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు శరీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి కూడా దోహదపడతాయని తెలిపారు. నేటి ఆధునిక జీవనశైలిలో యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. క్రీడా స్ఫూర్తి యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా క్రీడ మైదానాలు ఏర్పాటు చేయడంతో పాటు వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. క్రీడా సదుపాయాలను సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని కోరారు. ప్రతి విద్యార్థి తన రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, క్రీడాకారులు, క్రీడా పోటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతో వివక్ష లేని సమాజ నిర్మాణం

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 30)**
ప్రస్తుతం మహిళలు అనేక రంగాల్లో రాణిస్తున్నారని, మహిళా సాధికారతతో వివక్ష లేని సమాజ నిర్మాణం జరుగుతుందని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న మహిళా సంక్షేమ వారోత్సవాల్లో శనివారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని స్నేహ సంఘాల సభ్యులతో మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యూనిసెఫ్ సహకారంతో బాలికల సర్వతోముఖాభివృద్ధికి జిల్లాలోని అన్ని గ్రామాల్లో స్నేహ సంఘాలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. బాలికలు ప్రజాస్వామ్య వ్యవస్థ,నాయకత్వ నైపుణ్యాలు, ప్రజా సమస్యల ప్రతిపాదన, ప్రశ్నించడం, తదితర విషయాలపై అవగాహన పెంపొందించు కునేందుకు మాక్ పార్లమెంట్ దోహదపడుతుం దన్నారు. స్నేహ సంఘాల ద్వారా అమ్మాయిలు తమ గ్రామాల్లోని బాల్య వివాహాలు, నిరక్షరాస్యత వంటి సామాజిక సమస్యలను పరిష్క రించేందుకు తమ వంతుగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా బాలికలు మాక్ పార్లమెంట్ ద్వారా జిల్లాలోని వివిధ సామాజిక సమస్యలను ప్రస్తావించారు. పలు పాఠశాలల్లో మరుగుదొడ్లు లేకపోవడం,



ఉన్నచోట పరిశుభ్రంగా లేకపోవడం, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల ఆవశ్యకత, రవాణా సౌకర్యాల కొరత, తదితర సమస్యలను బాలికలు తెలియజేయగా సంబంధిత అధికారులు వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం బాలికలు ఐడిఓసిలో ఉన్న పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను సందర్శించి అక్కడి పనితీరును గురించి సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ రాష్ట్ర సమన్వయకర్త మురళి, డిఆర్డిఓ ముషాహిదా బేగం, ఏపిడి శ్రీనివాస్, డిడబ్ల్యూఓ సునంద, డిఇఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

ఆదివారం, మే 31, 2026

# పార్టీ కష్టకాలంలో జెండా మోసిన నాయకుడు వెంగళరావు

**మండల అధ్యక్ష పదవి వెంగళరావుకే ఇవ్వాలి**

**- బీసీ సెల్ నాయకులు వెలిశాల రమేష్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే30(మీడియా టుడే):**
కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఏర్పాటు చేస్తున్న మండల కమిటీల్లో లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్ష పదవిని ఏనుగుల వెంగళరావుకు కేటాయించాలని బీసీ సెల్ నాయకుడు వెలిశాల రమేష్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. పార్టీ కష్టకాలంలో సైతం జెండాను భుజాన వేసుకుని నిరంతరం పనిచేసిన నాయకుడు వెంగళరావు అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలకు అండగా నిలిచిన వ్యక్తి ఏనుగుల వెంగళరావు అని అన్నారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన ఆయన సేవలను అధిష్టానం గుర్తించాలని కోరారు.బీసీ సామాజిక వర్గానికి చెందిన వెంగళరావు అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్నారని, మండలంలో ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు తన వంతు సహాయం అందిస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. అందరినీ కలుపుకుని ముందుకు నడిపించే నాయకత్వ లక్షణాలు ఆయనలో ఉన్నాయని పేర్కొన్నారు.పార్టీ పట్ల నిబద్ధత, ప్రజల్లో ఆదరణ, నాయకత్వ సామర్థ్యం వంటి అన్ని అర్హతలు వెంగళరావుకు ఉన్నందున లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఆయనకే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని బీసీ సెల్ నాయకుడు వెలిశాల రమేష్ డిమాండ్ చేశారు.

# పటాన్ చెరు , జేపీ కాలనీ డివిజన్లలో రూ.48 లక్షలతో ఏర్పాటు చేసిన ఎయిర్‌టెక్ సిల్ట్ గ్రాబర్ ప్రారంభం



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 30 :**
పటాన్ చెరు, జేపీ కాలనీ డివిజన్లలో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి రూ.48 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఎయిర్‌టెక్ సిల్ట్ గ్రాబర్‌ను ఈరోజు ఉదయం పటాన్ చెరు క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి , పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పటాన్ చెరు జేపీ కాలనీ డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటిని వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్ ఎస్ బి మేనేజర్ ప్రేమ్ కుమార్ గారు, జావిద్ గారు, సూపర్వైజర్ వంశీకృష్ణ గారు, మనోహర్ గారు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎంటీ నగర్‌లో స్మశాన వాటికల కోసం భూ కేటాయింపు చేయాలి

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సాయిజెన్ శేఖర్**



**ఉప్పల్, మే 30 (మీడియా టుడే ప్రతినిధి):**
హెచ్‌ఎంటీ నగర్ డివిజన్‌లో హిందూ, ముస్లిం, క్రైస్తవ మతస్థుల కోసం స్మశాన వాటికలకు భూమి కేటాయించాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ శనివారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఇటీవల ఏర్పడిన హెచ్‌ఎంటీ నగర్ డివిజన్‌లో సుమారు 50 వేలకుపైగా జనాభా నివసిస్తున్నప్పటికీ హిందూ, ముస్లిం, క్రైస్తవ మతస్థులకు ప్రత్యేక స్మశాన వాటికలు అందుబాటులో లేవని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కారణంగా మరణాలు సంభవించినప్పుడు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.హెచ్‌ఎంటీ నగర్ పెద్ద చెరువు తూర్పు భాగంలో, లక్ష్మీ స్టార్చ్ కంపెనీ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని స్మశాన వాటికల కోసం కేటాయించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్, స్థలాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని ఉప్పల్ తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.

# బాలికలు, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 30( మీడియా టుడే):
బాలికలు, మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో మహిళ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా సంక్షేమ అధికారి స్వరూపారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధి ప్రమీల లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు, బాలికలు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మహిళలు, బాలికల హక్కులపై అనేక చట్టాలు తీసుకువచ్చాయని, సమాజంలో మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మహిళలు, బాలికలు చట్టాలను గౌరవించాలని, బాల్య వివాహాలపై సమాచారం అందితే వెంటనే అధికారులకు తెలియజేయాలని, విద్యార్థులు తాము చదువుకునే పాఠశాలలను దేవాలయాలుగా భావించాలని తెలిపారు. ఈ సందర్భంగా పుల్లాస్ కార్యక్రమంలో భాగంగా సిర్పూర్ యు మండల కేంద్రానికి చెందిన 74 ఏళ్ల వృద్ధురాలు మెస్రం జిజాబాయి ఉల్లాస పరీక్ష వ్రాసి ఉత్తీర్ణులైన సందర్భంగా కలెక్టర్ సాలువాతో సన్మానించి అభినందించారు. మాక్ పార్లమెంట్ ద్వారా హక్కులు, చట్టాలపై వివరించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు, మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

# ఏఐటియుసి కృషితో అండర్‌గ్రౌండ్ కార్మికులకు సర్ఫేస్ పోస్టింగ్స్

**- బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ వై. రాంగోపాల్**

**- కార్మికుల సమస్యల పై నిబద్ధతతో పని చేస్తున్నాం**




**మణుగూరు,మే30( మీడియా టుడే):**
మణుగూరు ఏరియాలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం ఏఐటీయూసీ పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి, వివిధ స్ట్రక్చర్ సమావేశాల్లో సమస్యను ప్రస్తావించడం వల్లే సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ల నియామక ప్రక్రియకు మార్గం సుగమమైందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ తెలిపారు.ఏరియాలో మ్యాన్‌పవర్ కొరత కారణంగా మిగిలిన కార్మికులపై పనిభారం అధికంగా పడుతోందని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. ఈ క్రమంలో సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ల నియామకానికి సర్క్యులర్ జారీ కావడం జరిగిందని, దాని ఫలితంగా 108 మంది అండర్‌గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్లను సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లుగా మారుస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.ఇది పూర్తిగా ఏఐటీయూసీ నిరంతర కృషి ఫలితమేనని పేర్కొన్నారు. అదేవిధంగా ఏరియాలో పనిచేస్తున్న ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ టెక్నీషియన్లకు సర్ఫేస్ కన్వర్షన్ కల్పించేందుకు కూడా ఏఐటీయూసీ నాయకత్వం ప్రత్యేకంగా కృషి చేసిందని చెప్పారు. దాని ఫలితంగానే ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ ఉద్యోగులకు ఓపెన్‌కాస్ట్ గనులు మరియు ఇతర విభాగాల్లో సర్ఫేస్ పోస్టింగ్స్ కల్పించే ప్రక్రియ ప్రారంభమైందని వివరించారు.కార్మికుల సమస్యల పట్ల నిబద్ధతతో, నిజాయితీగా పనిచేస్తూ వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని, కార్మికులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని వై. రాంగోపాల్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం. రామనరసయ్య, ఆఫీస్ బేరర్ ఆవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెట్లచిట్టాపూర్ లో కాలిపోయిన దాదాపు 2వేల చెట్ల ఈత వనం గీత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ (IAS) మరియు స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ సానుకూల స్పందన**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 30:**
జగిత్యాల జిల్లా,కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గం,మెట్పల్లి మండలం ,మెట్లచిట్టాపూర్ గ్రామంలో కొద్దిరోజుల క్రితం కాలిపోయిన దాదాపు 2వేల చెట్ల ఈత వనం కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున సహాయం కోసం,గ్రామానికి చెందిన పలు అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే గారి చొరవతో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ (ఐఏఎస్)ను కలిసిన గీత కార్మిక కుటుంబ సభ్యులు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జరిగిన నష్టాన్ని అంచనావేసి ఆ నివేదికను ముఖ్యమంత్రి ద్రుష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరుపున సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు.ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్ఎల్ఏ కల్వకుంట్ల సంజయ్ కుమార్ మాట్లాడుతూ మెట్లచిట్టాపూర్ గ్రామ అభివృద్ధిలో తాను ఎప్పుడు ముందుంటానని, ప్రజాసమస్యల పరిష్కారం కోసం కట్టుబడిఉంటానని అన్నారు. నిన్న గ్రామాన్ని సందర్శించి కాలిపోయిన దాదాపు 2వేల చెట్ల ఈత వనం ప్రాంతంను సందర్శించి గీత కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందించేలా చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.గ్రామంలో త్రాగునీటి కొరకు మరియు ప్రజా అవసరాల నిమిత్తం బోరు బావులు వేయించడం కోసం,శిథిలావస్థ లో ఉన్న ప్రభుత్వ పాఠశాల పునర్నిర్మాణం మరియు అసంపూర్తిగా మిగిలిపోయిన పాఠశాల భవనం నిర్మాణం కొరకు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ కు గ్రామ సర్పంచ్ అరుణ గంగాధర్ విన్నవించగా వారు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ద్వారా సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# గద్వాల పట్టణంలోని ఆక్రమణల తొలగింపునకు సహకరించాలి

**ట్రాఫిక్ సీఐ ఎం.విద్యాసాగర్**




గద్వాల పట్టణంలో ఎంక్రోచ్ మెంట్ కు ప్రజలు సహకరించాలి ట్రాఫిక్ అంతరాయంలేని పట్టణంగా తీర్చిదిద్దాం మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టరీత్యా నేరం అక్రమ రవాణ పై దృష్టిసారించం ట్రాఫిక్ అంతరాయం లేని పట్టణంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం గద్వాల ట్రాఫిక్ సీఐ ఎం.విద్యాసాగర్ గద్వాల పట్టణాన్ని ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేని ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దడానికి ప్రజలు, వ్యాపారులు పూర్తి స్థాయిలో సహకరించాలని గద్వాల ట్రాఫిక్ సీఐ ఎం.విద్యాసాగర్ శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ,రహదారి భద్రతపై ఆయన పలు కీలక సూచనలు చేశారు.ఆక్రమణల తొలగింపునకు సహకరించాలి గద్వాల పట్టణంలో రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణల వల్ల తీవ్ర ట్రాఫిక్ అంతరాయం కలుగుతోంది. గద్వాల మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డుకు ఇరువైపుల అక్రమణలు తొలగించేందుకు వ్యాపారులు, ప్రజలు సహకరించాలని సూచించారు.18 సంవత్సరాల లోపు ఉన్న మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం అని, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి మైనర్లకు వాహనాలు ఇస్తే,వారి తల్లిదండ్రులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టిగద్వాల పరిసర ప్రాంతాల్లో జరిగే ఇసుక, మట్టి, అక్రమ, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా పైనా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారని, నిబంధనలు మీరి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.పట్టణ ప్రజల భద్రత, ప్రయాణ సౌకర్యం దృష్ట్యా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి, సహకరించాలని ట్రాఫిక్ సీఐ ఎం.విద్యాసాగర్ తెలిపారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 30( మీడియా టుడే ):**
జిల్లాలో జూన్ 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఉన్నందున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని పాలనాధికారి చాంబర్ నుండి జిల్లా అధికారులు, మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇతర అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 1వ తేదీన జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి పొరపాట్లు లేకుండా విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అధికారులకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, విధులలో అలసత్వం లేకుండా ఏర్పాటు చేయాలని తెలిపారు. కాగజ్ నగర్ ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించే బహిరంగ సభకు మహిళా సంఘాల సభ్యులను తరలించాలని, మహిళలను బస్సులలో తీసుకురావాలని, ప్రతి బస్సుకు ఇద్దరు సిబ్బందిని ఇన్చార్జులుగా నియమించాలని, త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రజలు సభ స్థలికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పసుపు కార్యకర్త ఉండేలా తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. బస్సులో వచ్చేటప్పుడు ఎండ తీవ్రత దృష్ట్యా రక్షణ చర్యలు తీసుకోవాలని, సభ




అనంతరం తిరిగి గ్రామాలకు చేరుకునే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని తెలిపారు. అధికారులకు సమన్వయంతో పనిచేసి బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి లక్ష్మీనారాయణ, గృహ నిర్మాణ శాఖ పి.డి. ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

ఆదివారం, మే 31, 2026

## శ్రీవారిని దర్శించుకున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

### ఆలయ సాంప్రదాయాలతో ఘన స్వాగతం



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ఖమ్మం జిల్లా కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి స్వామి దర్శనానికి రాగా ఆలయం అధికారులు ఆలయ సాంప్రదాయాలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అన్నపూర్ణ సత్రంలో పులిహోర చెక్కర పొంగలి ప్రసాద వితరణ చేయడం జరిగింది. సుమారు 400 మంది భక్తులకు అన్నదానం గావించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్రావు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ్ దేవశర్మ,ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, అర్చకులు మరియు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 30 :**
ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేసినట్లు బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గ శాసనసభ్యులు రాకేష్ రెడ్డి ఆదేశాలతో అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయగా, లబ్ధిదారులు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కి బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అన్నారం రాజు, చారి, బొట్టు రాజు, బొల్లం అనూష, అరుణ్ కుమార్, షికారి శ్రీనివాస్, ఉదయ్ గౌడ్, పెద్దోళ్ల భరత్, శ్రవణ్ కుమార్ గౌడ్ తదితరులు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్**

**ప్రతి ఒక్కరు కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి**

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 30 మీడియా టుడే**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్ష చేయించుకున్న జిల్లా కలెక్టర్ దీపక్ .జిల్లాలో కల్లెక్ట్రేట్ కార్యాలయంలో శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ , హైదరాబాద్ వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, వైద్య సిబ్బందితో మాట్లాడి శిబిరం నిర్వహణ, రోగులకు అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్వయంగా కంటి పరీక్ష చేయించుకుని, ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు నిర్దిష్ట వ్యవధిలో కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమని తెలిపారు.ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయని, ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శిబిరంలో వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు తదుపరి చికిత్సలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటా చారి , వైద్య ఆరోగ్య శాఖ అధికారి పవిత్ర, ఏ ఓ పర్వీన బేగం వైద్యులు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు వ్యవసాయంలో అవగాహన కలిగి ఉండాలి

### సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**మునగాల మే 30 (మీడియా టుడే)-:** మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ ఆవరణలో. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో . రైతులకు మరియు ఉపాధి హామీ కూలీలకు ప్రత్యేక గ్రామ సభ మరియు అవగాహన సదస్సు కార్యక్రమం. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో. రైతులకు ఒ మరియు ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. రైతులు వరి కొయ్యలను కాల్చకుండా భూమిని ఆరోగ్యాన్ని భవిష్యత్తు ను కాపాడాలని వరి కొయ్యలను కాల్చడం వల్ల నేలపై ప్రభావం సూక్ష్మ జీవులు చనిపోతాయని. నేల సారవంతం తగ్గుతుందని వరి కొయ్యాలలో ఉండే పోషకాలు బలాన్ని ఇస్తాయని వరి కొయ్యలకు నిప్పు పెడితే వాయి కాలుష్య పెరుగుతుందని అలాగే భూగర్భ జలాలు ఇంకెందుకు ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్ల ను నిర్మించుకోవాలని ఉపాధి హామీ పనుల్లో వచ్చే వర్షాకాలంలో మన మహోత్సవం లో బాగంగా మొక్కలను ప్రదేశాలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్ వార్డ్ సభ్యులు షేక్ అజీజ్ మియా పచ్చిపాల అశ్విని రేపూరి కళ్యాణి బాబు మీసాల బిక్షం పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు యువత తదితరులు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు

# అవయవ రక్షణ శస్త్రచికిత్సల్లో టిఆర్ ఆర్ హాస్పిటల్‌కు విశేష విజయాలు


**-ఇలిజారోవ్ పద్ధతితో 13 సెం.మీ. ఎముక పునర్నిర్మాణం**

**- కాలు తొలగించే పరిస్థితి నుంచి రోగికి కొత్త జీవితం.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
క్లిష్టమైన ఎముక గాయాలు, ఇన్‌ఫెక్షన్లు మరియు ప్రమాదాల్లో అవయవ రక్షణ చికిత్సలో ఖమ్మంలోని టిఆర్ ఆర్ ఆర్థో యాక్సిడెంట్ కేర్ హాస్పిటల్ వైద్య బృందం విశేష ఫలితాలు సాధించినట్లు ప్రముఖ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు.శనివారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేవలం ఏడాదిన్నర కాలంలోనే అనేక అరుదైన, క్లిష్టమైన ఆర్థోపెడిక్ కేసులకు విజయవంతంగా చికిత్స అందించినట్లు వెల్లడించారు.వైద్యుల వివరాల ప్రకారం, తీవ్రమైన క్రష్ ఇంజరీలతో ఎముకలు, మృదు కణజాలం దెబ్బతిన్న పలువురు రోగులకు ఇలిజారోవ్ టెక్నిక్" ద్వారా అవయవ రక్షణ చికిత్స అందించారు. ఈ పద్ధతిలో ఎముక పెంపు (బోన్ లెంగ్త్నింగ్ ) మరియు ఎముక పునర్నిర్మాణం (బోన్ రికన్స్ట్రక్షన్ ) చేసి మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు.శ్రీలత అనే మహిళకు జరిగిన తీవ్రమైన క్రష్ ఇంజరీ తర్వాత ఇలిజారోవ్ పద్ధతితో 12.2 సెంటీమీటర్ల ఎముక పెంపు చేసి అవయవాన్ని కాపాడినట్లు పేర్కొన్నారు. అలాగే ఇన్‌ఫెక్టెడ్ నాన్-యూనియన్ టిబియా సమస్యతో బాధపడుతున్న ఉదయ్‌కు 6 సెంటీమీటర్ల లింబ్ లెంగ్తెనింగ్, సురేష్‌కు 8 సెంటీమీటర్ల ఎముక పెంపు విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు.అత్యంత క్లిష్టమైన కేసుగా లారీ డ్రైవర్ సోమేశ్వరరావు చికిత్సను వైద్యులు వివరించారు. రెండు కాళ్లలో తీవ్రమైన క్రష్ ఇంజరీలు, విస్తృతమైన సాఫ్ట్ టిష్యూ నష్టం కారణంగా కాలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడినప్పటికీ, ఇలిజారోవ్ పద్ధతి, స్కిన్ గ్రాఫ్టింగ్ మరియు దీర్ఘకాలిక పునరావాస చికిత్సల ద్వారా 13 సెంటీమీటర్ల ఎముక పునర్నిర్మాణం చేసి అవయవాలను కాపాడగలిగినట్లు తెలిపారు. సుమారు 13 నెలల చికిత్స అనంతరం రోగి తిరిగి నడిచే స్థితికి చేరుకున్నట్లు చెప్పారు.అదే విధంగా, తీవ్రమైన వాల్గస్ డిఫార్మిటీ, ఆస్టియోఆర్థ్రైటిస్‌తో బాధపడుతున్న ప్రమీలకు టోటల్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స నిర్వహించి సాధారణ జీవితం అందించినట్లు వివరించారు.రోడ్డు ప్రమాదాలు, దాడుల కారణంగా బహుళ ఫ్రాక్చర్లు, తలకు గాయాలతో చేరిన పలువురు రోగులకు దశలవారీ శస్త్రచికిత్సలు నిర్వహించి పూర్తిగా కోలుకునేలా చేసినట్లు తెలిపారు.ఈ విజయాలు వైద్యులు, అనస్థీషియా నిపుణులు, నర్సింగ్ సిబ్బంది, ఫిజియోథెరపిస్టులు మరియు ఇతర సిబ్బంది సమిష్టి కృషి ఫలితమని డాక్టర్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అత్యాధునిక వైద్య సాంకేతికతతో ప్రజలకు నాణ్యమైన, అందుబాటు వైద్య సేవలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

# ముఖ్యమంత్రిని దూషించినందుకు కామేపల్లి పోలీస్ స్టేషన్లో కేసు పెట్టిన కాంగ్రెస్ నాయకులు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ పతే మహమ్మద్' మేకల మల్లి బాబు యాదవ్ లను వ్యక్తిగతంగా అసభ్యకరంగా దూషిస్తూ వాయిస్ మెసేజ్ వాట్సాప్ గ్రూపు లలో కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన దేవండ్ల సీతారాములు అనే వ్యక్తి పెట్టడం వలన అతనిపై కామేపల్లి పోలీస్ స్టేషన్లో 296(బి ),351,352(బి )బి ఎన్ ఎస్ సెక్షన్ల క్రింద కేసు నమోదయింది. శుక్రవారం నాడు రాత్రి 10 గంటలకు రాం రెడ్డి వెంకట్ రెడ్డి సైన్యం, మరియు కామేపల్లి బీసీ వాట్సాప్ గ్రూపులలో వ్యక్తిగతంగా దూషిస్తూ మెసేజ్ పెట్టడం జరిగింది. దీనిపై ఫిర్యాదు చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ ను వివరణ అడగ్గా కావాలని కొంతమంది కాంగ్రెస్ పార్టీని పలుచన చేయాలని, ఇటీవల మండలాధ్యక్షులుగా నియమితులైన గుజ్జర్లపూడి రాంబాబు సన్మాన కార్యక్రమానికి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కదిలి రావడం జీర్ణించుకోలేక వ్యక్తిగతంగా ఎదురుగా ఉండి మాట్లాడలేని కొంతమంది ఇలా చేయడం దురదృష్టకరమని, దీనిపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం, ఎఫ్ఐఆర్ ఫైల్ చేయడం జరిగిందని తెలిపారు.

# భూ సమస్యలు పరిష్కరించడంలో సర్వేయర్ల పాత్ర కీలకం

### జిల్లా అదనపు కలెక్టర్ కే వెంకటాచారి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 30 మీడియా టుడే**
: వికారాబాద్ జిల్లాలో భూసమస్యలు పరిష్కరించడంలో సర్వేయర్ల పాత్ర కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వెంకటాచారి తెలిపారు.భూ సర్వేల నిమిత్తం శిక్షణ పొందిన సర్వేయర్లతో శనివారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ కె. వెంకటచారి మాట్లాడుతూ...గ్రామాల్లో ఎలాంటి విమర్శలకు తావు లేకుండా భూముల కొలతలను నిర్వహించాలన్నారు. గ్రామాల్లోని భూముల పూర్తి సమాచారాన్ని తీసుకొని, గ్రామ మ్యాపును పరిపూర్ణంగా తెలుసుకోవాలని ఆయన తెలిపారు. శిక్షణ పొందిన సర్వేయర్ లు తమకు అప్పచెప్పిన పనులు బాధ్యతయుతంగా చేపట్టాలని ఆయన తెలిపారు. మండల సర్వేయర్లకు సహకారిగా ఉంటూ తహసీల్దారులు అప్పజెప్పిన పనులను చేపట్టాలని ఆయన తెలిపారు. సర్వేయర్లు ఇచ్చిన సర్వే నివేదిక ప్రమాణికంగా ఉండాలని ఆయన తెలిపారు. ఏవైనా తెలియని విషయాలు ఉంటే అధికారుల సూచనలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదని ఆయన తెలిపారు. మండలాల వారిగా కేటాయించిన శిక్షణ పొందిన సర్వేయర్లు, మండలాల మార్పుకై తమ ప్రతిపాదనను అధికారి దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.జిల్లాలో 150 మంది శిక్షణ పొందిన సర్వేయర్ లను నియమించడం జరిగిందని, మొదటి విడతగా 69 మంది, రెండో విడతగా 81 మంది శిక్షణ పొందిన సర్వేయర్ లను కేటాయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. వికారాబాద్ మండలానికి 13, దారూర్ 8, కోట్ పల్లి 4, బంట్వారం 4, మర్పల్లి 8, మోమినిపేట్ 8, నవాబ్ పేట్ 8, పూడూరు 8, పరిగి 14, దోమ 6, కుల్కచర్ల 7, చౌడాపూర్ 5, తాండూర్ 9, పెద్దేముల్ 9, బషీరాబాద్ 6, యాలాల్ 6, కొడంగల్ 10 , దౌల్తాబాద్ 6, బొమ్మరాస్ పేట్ 6, దుద్యాల్ 5 మంది చొప్పున శిక్షణ పొందిన సర్వేయర్లను కేటాయించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ కె. వెంకటాచారి తెలిపారు. ఈ సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి మధుసూదన్, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# వాలి బాల్ క్రీడాకారిణి ఉప్పల కవితకు సన్మానం

### సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్

**జనగామ జిల్లాకొడకండ్ల మీడియా టుడే మే 30:**
కొడకండ్ల లో క్రీడలను అభివృద్ధి చేసుకొని క్రీడాకారులను ప్రోత్సహించుకుందాం అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారం గ్రామానికి చెందిన అంతర్జాతీయ వాలీ బాల్ క్రీడాకారిణి ఉప్పల కవిత ను తన నివాసం లో ఘనం గా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉప్పల కవిత తో గ్రామంలో క్రీడల అభివృద్ధికి చేస్తున్న ప్రయత్నాలు చర్చించారు. ఇక్కడి క్రీడాకారులు ఉన్నత స్థాయిలో రాణించేందుకు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు అందే అరుణ్ కుమార్, మార్గం వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు

**-జిల్లా కలెక్టర్ కె. హైమావతి .**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 30 :** సిద్దిపేట జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో జూన్ రెండవ తేదీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించడం జరుగుతుందని ఆ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు శాఖల వారీగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్డీవో సిద్దిపేట మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. స్టేజ్ డెకరేషన్, గ్రౌండ్ ముస్తాబు రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ప్రతిబింబించేలా రూపొందించాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ,గృహ నిర్మాణం, వ్యవసాయం, హార్టికల్చర్, పౌరసరఫరాలు, సోలార్ పవర్, జనగణన 2027, ప్రత్యేక ఓటర్ నమోదు, మరియు ఇతర అన్ని శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని వివరించేలా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమం ముఖ్య అతిథి ప్రసంగ ప్రతులను సిద్ధం చేయాలని, పబ్లిక్ ఆ డ్రెస్సింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని చూడాలని, ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, సీటింగ్ ప్రాబ్లం లేకుండా చూడాలని, ఎండలు అధికంగా ఉన్నందున అవసరమైన మందులతో మెడికల్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని, మున్సిపల్ కమిషనర్ సిద్దిపేట గ్రౌండ్ ను శుభ్రం చేయించాలని, గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఈ కార్యక్రమానికి ముందస్తుగా అతిథులకు ఆహ్వానం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్, డిఆర్ఓ నాగరాజమ్మ, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారుల తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య నగర్ ప్రజల ఆవేదన

**- వరదలు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని డిమాండ్.**

**మున్సిపల్ కమిషనర్ కు వినతి.**



**మణుగూరు,మే30( మీడియా టుడే):** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ ప్రజలు గత పదేళ్లుగా ఎదుర్కొంటున్న వరదలు, డ్రైనేజీ ఓవర్‌ఫ్లో, ఆరోగ్య మరియు ఆర్థిక సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ప్రతి వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే కాలనీ మొత్తం నీటమునిగిపోతుందని, డ్రైనేజీ నీరు రోడ్లపైకి పొంగిపొర్లి ఇళ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మురుగు నీటి కారణంగా డెంగ్యూ, వైరల్ ఫీవర్లు, చర్మవ్యాధులు వంటి అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది ఇళ్లలోకి నీరు చేరి గృహోపకరణాలు, ఫర్నిచర్, విద్యుత్ పరికరాలు దెబ్బతింటుండటంతో కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో వెంటనే వరద నివారణ చర్యలు చేపట్టడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడం, పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయడం, ప్రత్యేక శానిటేషన్,వైద్య శిబిరాలు నిర్వహించాలని ప్రజలు వినతిపత్రం ద్వారా ఎమ్మెల్యేను కోరారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్లలో పరిశీలన**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 30**

వైద్యులు, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శనివారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐ ఎం యూ, ఐసీయూ, ఎస్ఎన్ సీయూ, మెటర్నిటీ వార్డుల్లో పరిశీలించి.. రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై ఆరా తీశారు.రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిత్యం సమయానుసారంగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు.

**వైద్య సేవలు ఎలా ఉన్నాయి**


ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆరా తీశారు. చిన్నారితో ఉన్న మహిళతో మాట్లాడారు. ఆసుపత్రికి ఎప్పుడు వచ్చారు? పాప ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు.

**ఉన్నత విద్యను అభ్యసించాలి**

ఐఎంయూ వార్డులో చికిత్స పొందుతున్న బాలుడు, బాలికతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఏ అనారోగ్య సమస్యతో వచ్చారో.. ఆరా తీసి.. ఎక్కడి వరకు చదువుకున్నారు అడిగి తెలుసుకున్నారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఐటీఐలో స్వయం ఉపాధి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారు పూర్తి వివరాలతో వెళ్లి కలవాలని తెలిపారు. కోర్సుల్లో ఉచిత విద్య ఉంటుందని, మంచి ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పరిశీలనలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, వైద్యులు సంతోష్, సుమన్ మోహన్ రావు, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ జల వ్యవస్థ విచ్ఛిన్నమైన గొలుసుకట్టు చెరువుల వ్యవస్థ

**సీతారాం ధూళిపాళ - వ్యవస్థాపక అధ్యక్షులు,ది సిటిజన్స్ కౌన్సిల్**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 30:** హైదరాబాద్ నగరం ఒకప్పుడు కుతుబ్ షాహీలు,నిజాంలు అభివృద్ధి చేసిన అద్భుతమైన గొలుసుకట్టు చెరువుల (జఫ్ఘుఱఅ-ాఱఅని ఘుఎవం) వ్యవస్థతో ప్రసిద్ధి చెందింది.ఒక చెరువు నిండితే అదనపు నీరు కాలువలు, వాగులు,నాళాల ద్వారా తదుపరి చెరువుకు చేరేది.ఈ సహజ ప్రక్రియ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు సమృద్ధిగా పునరుద్ధరిం చబడేవి. అదే సమయంలో వరదల తీవ్రత కూడా తగ్గేది.నేడు కోటి మందికి పైగా జనాభా కలిగిన హైదరాబాద్ మహానగర ప్రాంతంలో ఈ సహజ జల వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. వేలాది చెరువులు,కుంటలు, వాటిని అనుసంధా నించే ఫీడర్ ఛానెల్లు ఆక్రమణలు,రియల్ ఎస్టేట్ అభివృద్ధి,ప్రణాళికలేని పట్టణీకరణ కారణంగా కనుమరుగవుతున్నాయి లేదా పరస్పర అనుసంధానం కోల్పోతున్నాయి.ముఖ్యంగా ఫీడర్ ఛానెల్ల ఆక్రమణలు, నాళాల కాంక్రీటీకరణ ఆందోళనకర అంశాలు. గతంలో మట్టి నాళాలు వర్షపు నీటిని భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పెంచేవి. ప్రస్తుతం కాంక్రీటు నాళాలు నీటిని వేగంగా తరలిస్తున్నప్పటికీ, భూమిలోకి నీరు ఇంకే అవకాశాన్ని పూర్తిగా అడ్డుకుంటున్నాయి. అలాగే రోడ్లు,కాలనీలు,వాణిజ్య సముదాయాల విస్తృత కాంక్రీటీకరణ కారణంగా నగరంలోని సహజ జల శోషణ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయింది.దీని ఫలితంగా హైదరాబాద్ వర్షాకాలంలో వరదలు,వేసవిలో నీటి కొరత అనే విరుద్ధ పరిస్థితిని ఎదుర్కొంటోంది. తగినంత వర్షపాతం నమోదవుతున్నప్పటికీ,అధిక భాగం వర్షపు నీరు ఉపరితల ప్రవాహంగా వెళ్లిపోతోంది.దీంతో భూగర్భ జలాలు క్షీణించి బోర్‌వెల్లు,ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.దీర్ఘకాలిక జల భద్రత కోసం ప్రభుత్వం గొలుసుకట్టు చెరువుల వ్యవస్థ పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఫీడర్ ఛానెల్లలోని ఆక్రమణలను తొలగించడం, చెరువులను పరస్పరం అనుసంధానం చేయడం,బఫర్ జోన్లను పరిరక్షించడం,నాళాల అనవసర కాంక్రీటీకరణను నివారించడం, ప్రతి భవనం మరియు కాలనీలో వర్షపు నీటి సంరక్షణ గుంతలు (ఝఱఅ ఔవతీ ఝతీజవర్‌ఱఅస్త్ర ాఱం) మరియు ఇంకుడు గుంతలను తప్పనిసరి చేయడం అత్యవసరం. హైదరాబాద్‌లో భూగర్భ జలాల సంక్షోభం వర్షాల కొరత వల్ల కాదు; ప్రకృతి సిద్ధమైన జల నిర్వహణ వ్యవస్థను విచ్ఛిన్నం చేయడం వల్ల ఏర్పడింది. భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించాలంటే గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ,భూగర్భ జలాల రీఛార్జ్‌కు ప్రాధాన్యతనిచ్చే పట్టణ ప్రణాళికలను అమలు చేయాల్సిన అవసరం ఉంది.

# మహిళల భాగస్వామ్యంతో సమాజా ఆర్థిక అభివృద్ధికి కృషి

**-మహిళలను విజయవంతమైన వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యం**

**-ప్రతి నియోజకవర్గంలో ఒక మహిళా శక్తి సూపర్ మార్కెట్లు. - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**




**మహబూబ్‌నగర్. మే30(మీడియా టుడే):-** మహబూబ్‌నగర్ నగరంలోని బృందావన్ క్లాసిక్ గార్డెన్‌లో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పడేలా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో " "మహిళా శక్తి సూపర్ మార్కెట్లు" ఏర్పాటు చేసి, మహిళా సంఘాల సభ్యులను భాగస్వాములుగా, షేర్‌హోల్డర్లుగా చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ సూపర్ మార్కెట్లను మహిళలే నిర్వహిస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా సేవలు అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది మహిళలకు ఉపాధి, గౌరవం కలుగుతుందని ఆయన చెప్పారు. మహిళలను భాగస్వాములుగా చేస్తే ఈ వ్యవస్థ భవిష్యత్తులో పెద్ద కార్పొరేట్ సంస్థగా ఎదగగలదని ఎమ్మెల్యే సూచించగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.సానుకూలంగా స్పందించి, వెంటనే విధివిధానాల రూపకల్పనకు అధికారులను ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. రాబోయే రోజుల్లో ప్రతి జిల్లా, నియోజకవర్గంలో మహిళా శక్తి సూపర్ బజార్లు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తక్కువ లీజుతో ప్రభుత్వ స్థలాలు ఇవ్వడం, రిటైల్ రంగంలో శిక్షణ అందించడం ద్వారా మహిళలను విజయవంతమైన వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కృతజ్ఞత సభలో వేలమంది మహిళలు పాల్గొని ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో రైస్ మిల్లులు, ఇతర పారిశ్రామిక యూనిట్ల నిర్వహణలో కూడా మహిళలకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి. వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ
# ఇంజనీరింగ్ కళాశాలలో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సు మంజూరు చేయాలి

**-మంత్రి పొన్నం**



Lr.No.238 /M(T&BCW)/GV/2026, dt.29.05.2026

Respected Sir,

I wish to bring to your kind notice about the growing importance of Mining Engineering as a field of study and employment, especially in regions like ours which are located in the coal belt area. Telangana, particularly the northern districts, has a strong presence of coal mining activities through Singareni Collieries. There is an increasing demand for qualified mining engineers both within the country and across the world.

However, at present, opportunities to pursue B.Tech (Mining Engineering) are very limited, especially in government institutions. Many students from economically weaker sections, despite having interest and capability, are unable to study this course due to the high fee structure in private colleges and universities.

Since this region is situated in the coal belt area and has close proximity to mining industries, it would be highly beneficial to introduce B.Tech (Mining Engineering) in this newly established Engineering College in Husnabad town under Shatavahana University.

In light of the above, it is requested to kindly consider introducing B.Tech (Mining Engineering) course in Shatavahana University College, Husnabad along with sanctioning required staff.

With high regards,

Yours sincerely,

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 30 :** హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ లో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం లేఖ రాశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ప్రత్యేకించి ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని సింగరేణి కాలరీస్ ద్వారా బొగ్గు తవ్వకం కార్యకలాపాలు బలంగా ఉన్నాయి. దేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా అర్హత కలిగిన మైనింగ్ ఇంజనీర్లకు డిమాండ్ పెరుగుతోందిఅయితే,ముఖ్యంగా ప్రభుత్వ సంస్థలలో బి.టెక్ మైనింగ్ ఇంజనీరింగ్ చదవడానికి అవకాశాలు చాలా పరిమితంగా ఉన్నాయి. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన చాలా మంది విద్యార్థులు, ఆసక్తి మరియు సామర్థ్యం ఉన్నప్పటికీ, ప్రైవేట్ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో అధిక ఫీజుల కారణంగా ఈ కోర్సును చదవలేకపోతున్నారు.ఈ ప్రాంతం బొగ్గు గనుల ప్రాంతంలో ఉండటం మరియు గనుల పరిశ్రమలకు సమీపంలో ఉండటం వలన, శాతావాహన విశ్వవిద్యాలయం పరిధిలో హుస్నాబాద్ పట్టణంలో కొత్తగా స్థాపించబడిన ఈ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ మైనింగ్ ఇంజనీరింగ్ ను ప్రవేశపెట్టడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.పై విషయాల దృష్ట్యా హుస్నాబాద్‌లోని శాతావాహన యూనివర్సిటీ కాలేజీలో బి.టెక్ మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సును ప్రవేశపెట్టడాన్ని,అలాగే అవసరమైన సిబ్బందిని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

**జిల్లా అధికారులందరూ సమానంతో పని చేయాలి - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 30 మీడియా టుడే**

వికారాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి జిల్లా అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటా చారి ల తో కలిసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2న జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పూర్తి ఏర్పాట్లు చేయాలనీ, జిల్లా అధికారులు అందరు సమన్వయంతో పని చేయాలనీ సూచించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున కాల్లెక్ట్రేట్ కార్యాలయ గ్రౌండ్ లో జాతీయ పతాకావిష్కరణలో భాగంగా పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ (నిర్వహణ నియమాల)ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని, జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీఓ తయారు చేయాలని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా జరిగే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, వివిధ శాఖల అభివృధి తెలిపే స్టాల్స్ ను ఏర్పాటు చేయాలనీ, అధికారులు ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు తగు ఏర్పాట్లను ముందస్తు జాగ్రత్తలతో నిర్వహించాలని స్పష్టం చేశారు. తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని, బందోబస్తు,అమరవీరుల స్థూపం, స్టేజ్ అలంకరణ లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి వాసు చంద్ర, కలెక్టరేట్ ఏవో ఫర్హీన బేగం , వివిధ శాఖల జిల్లా అధికారులు, డి ఎస్ పి వీరేశ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ తిరుమల థియేటర్ లో భారీ అగ్నిప్రమాదం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 30 :** కరీంనగర్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ స్టేడియం ఎదురుగా ఉన్న తిరుమల థియేటర్ శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంటకు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ అగ్ని ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం సంభవించింది . ఈ ప్రమాదంలో స్క్రీన్ ,సౌండ్ సిస్టం , 200 సీట్లు , ఫాల్ సీలింగ్ , ప్రొజెక్టర్ రూమ్ పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి . సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు .

## ఆపదలో అండగా 'మేము సైతం'..

### నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**మణుగూరు,మే30( మీడియా టుడే):**



మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని కేసీఆర్ డబుల్ బెడ్రూం ప్రాంతానికి చెందిన ఇరపా నగేశ్ (45) అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబానికి మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకుంది.నిరుపేద కుటుంబాల్లో కుటుంబ పెద్ద మరణిస్తే, వారు పుట్టెడు దుఃఖంలో ఉండటమే కాకుండా దహన సంస్కారాలు నిర్వహించడానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులను గమనించిన మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పసునూరి భాస్కర్ ఆధ్వర్యంలో ట్రస్ట్ పలు ఉచిత సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఆ కార్యక్రమాల్లో భాగంగా ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందిస్తోంది.ఇరపా నగేశ్ మరణించిన విషయం తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించి, వారి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిర్వహణ కోసం రూ.3,000 నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయం అందించడం ట్రస్ట్ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



**మంథని మే 30 (మీడియా టుడే):** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా శనివారం మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలను ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పెంటరి రాజు, మారుపాక నిహారిక, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు పనకంటి చంద్రశేఖర్, పేరవేణి లింగయ్య యాదవ్, బండ కిషోర్ రెడ్డి తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**మంథని మే 30 (మీడియా టుడే):**



మంథని ప్రాంత అభివృద్ధికి నిరంతరం సేవలందిస్తున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంథని పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో మంథని బస్టాండ్ లో ప్రయాణికులకు, ప్రజలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణి చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు నియోజకవర్గ ప్రజలకు అందేలా కృషి చేస్తున్న శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ , వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్,, కౌన్సిలర్లు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలి

### విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిగమించవచ్చు

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 30 మీడియా టుడే**

వికారాబాద్ జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సూచించారు.99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బాలల మాక్ పార్లమెంట్ - స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ.. విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిగమించవచ్చని దానికి విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థి దశ నుండే సమాజంపై అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంటరీ సమావేశాల్లో చర్చించే విషయాలపై కూడా అవగాహన కల్పించుకోవాలని ఆయన తెలిపారు. నూతనంగా వచ్చిన ఏఐ విధానంపై అవగాహన కల్పించుకుని సాంకేతికతను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యం అని మహాత్మా గాంధీ సూచించిన విషయాన్ని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. విద్యార్థులు భవిష్యత్తులో తమ లక్ష్యాన్ని ఎంచుకోవడంలో ఉన్నత అధికారుల సలహాలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో స్నేహ సంఘాల్లో సభ్యులుగా చేరాలని కలెక్టర్ సూచించారు.




ఇప్పటికి జిల్లాలో 4500 స్నేహ సభ్యులుగా నమోదు చేసుకు న్నారని, స్నేహ సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని, జిల్లా యంత్రాంగం తరఫునుంచి తమ సహకారం కచ్చితంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మాక్ పార్లమెంటరీలో విద్య, ఆరోగ్యం, హోం శాఖలపై చర్చించడం జరిగింది. మా పార్లమెంటరీ లో స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మంత్రులుగా స్నేహ సంఘాల సభ్యులు మంచి పాత్రను పోషించారని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా నూతన అక్షరాస్యులుగా చదువు నేర్చుకున్న అభ్యాసకులకు, చదువు నేర్పిన వాలంటీర్లకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ శ్రీనివాస్, అదనపు డీఆర్డీఏ నర్సింలు, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, వయోజన విద్య జిల్లా ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ బాబు, డీపీఎం నర్సింలు, కొమరయ్య, శేఖర్, నర్సింలు, జిల్లా మహిళా సమైఖ్య అధ్యక్షురాలు జానకీ, కార్యదర్శి శ్వేత, కోశాధికారి భాగ్యలక్ష్మి లతో పాటు స్నేహ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 30**

మహిళలు, చిన్నారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా శనివారం ఆదిలాబాద్ 'అమ్మ మాట - అంగన్‌వాడీ బాట' కార్యక్రమం నిర్వాహించారు . ఆదిలాబాద్ జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'అమ్మ మాట - అంగన్‌వాడీ బాట' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో కలిసి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, చిన్నారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. మాతాశిశు ఆరోగ్య రక్షణ, గర్భిణీలకు మరియు చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని గుర్తుచేశారు. "మన అంగన్‌వాడీ - మన పిల్లల బంగారు భవిష్యత్తు" అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజలందరూ అంగన్‌వాడీ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో ప్రజాస్వామ్య విలువలు, చట్టసభల పనితీరుపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా నిర్వహించిన 'మాక్ పార్లమెంట్' అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ మరియు ఇతర అధికారులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి ఫోటోలు ధిగి అందరిని అకట్టుకున్నరు.

## ప్రధానోపాధ్యాయులు విద్యాభివృద్ధికి రథసారథులు

### సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మందమకరందు



ప్రధానోపాధ్యాయులు విద్యాభివృద్ధికి రథసారథులు అని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మందమకరందు అన్నారు. శనివారం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ ప్రాంగణంలోని పీఎంఆర్సీ భవనంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహాల అధికారులతో నిర్వహించిన సమావేశంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మందమకరందు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా 2026 మార్చిలో నిర్వహించిన పదో తరగతి వార్షిక పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. గిరిజన విద్యాభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొంటూ, ప్రతి పాఠశాల అభివృద్ధి ప్రణాళికను రూపొందించి, దానికి అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు.విద్యాభివృద్ధికి పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అనే నాలుగు ప్రధాన స్తంభాలు ఆధారమని వివరించారు. వీటిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రధాన భూమిక పోషిస్తారని, స్పష్టమైన లక్ష్యాలతో విద్యా నాణ్యతను పెంపొందించవచ్చని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో వినూత్న ఆలోచనలతో విద్యార్థులకు ఆనందదాయకమైన అభ్యాస వాతావరణాన్ని కల్పించే కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు.పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు అవసరమైన చిన్నపాటి మరమ్మతులు చేపట్టనున్నట్లు పేర్కొంటూ, ఇప్పటికే ఉన్న వసతులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న సౌకర్యాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించే "బడిబాట" పోస్టర్‌ను ఆవిష్కరించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు 03.06.26 నుండి 19.06.26 వరకు బడిబాట కార్యక్రమాన్ని రోజువారీ ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని సూచించారు. ప్రతి గిరిజన గ్రామంలో ఐదు సంవత్సరాలు నిండిన బాలబాలికలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బడిబాట కార్యక్రమ నిర్వహణ కోసం ఏటీడీవోలు డివిజన్ వారీగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని తెలిపారు.ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో విద్యా సంవత్సర ప్రారంభానికి సంసిద్ధతలో భాగంగా రోజువారీ పరిశుభ్రత కార్యక్రమాల పట్టికను ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీడీలు శ్రీమతి రమాదేవి, అంబాజీ, డిప్యూటీ డీఈఓ చందన్, డీపీఓ ఆదిలాబాద్, ఏపీవో పీవీటీజీ భాస్కర్, ఉమ్మడి జిల్లాల ఐటీడీవోలు, ఏసీఎంవోలు, జేసీడీవోలు, ప్రధానోపాధ్యాయులు మరియు ఎస్సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కిరాణ షాప్స్, పాన్ షాప్స్ , బస్టాండ్ ప్రాంతాలలో నార్కోటిక్ జాగిలంతో తనిఖీలు

### మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాపై కఠిన చర్యలు తప్పవు

### ఎస్ఐ సిరిసిల్ల అశోక్

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 30**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కిరాణ షాప్స్ , పాన్ షాప్స్,బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం రోజు స్థానిక ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో నార్కోటిక్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా



చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని ఎస్ఐ సిరిసిల్ల అశోక్ పేర్కొన్నారు ఈ తనిఖీలో డాగ్ స్కాడ్ ఇంచార్జీ శ్రీనివాస్ , గంగరాజు పాల్గొన్నారు

# చిరుతల రామాయణం

**పల్లె గుండె చప్పుడు, మన సంస్కృతి వైభవం**

**గ్రామీణ ప్రాంతాలలో ఒకప్పుడు రాత్రి వేళల్లో ఊరంతా ఒకచోట**

**చేరి మైమరచిపోయేలా చేసిన అద్భుతమైన జానపద కళారూపం**



**ములుగు జిల్లా బండారుపల్లి మే30(మీడియా టుడే)**

చిరుతల రామాయణం ఆధునిక కాలంలో సాంకేతికత, టీవీలు, స్మార్ట్‌ఫోన్ల జోరు పెరిగి ఇలాంటి ప్రాచీన సంస్కృతి కనుమరుగైపోతున్న తరుణంలో, మన బండారుపల్లి గ్రామానికి చెందిన కళాకారులు ఈ సాంప్రదాయాన్ని సజీవంగా ఉంచడం నిజంగా ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయం.విశిష్టత మరియు ప్రాముఖ్యతసంగీత, నృత్య సమ్మేళనం కళాకారులు చేతుల్లో చెక్కతో చేసిన 'చిరుతలు' (తాళాలు) పట్టుకుని, లయబద్ధంగా వాయిస్తూ, పాటలు పాడుతూ నృత్యం చేస్తారు.భక్తిభావం: రామాయణ ఘట్టాలను, శ్రీరాముడి కథను సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యేలా పల్లె పదాలతో, హావభావాలతో ప్రదర్శిస్తారు.సామాజిక ఐక్యత: కులమతాలకు అతీతంగా ఊరిలోని ప్రజలందరినీ ఒకే వేదికపైకి తెచ్చే గొప్ప సామాజిక సాధనం ఈ చిరుతల రామాయణం. తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల్లో మన కళాకారుల జైత్రయాత్ర!కనుమరుగవుతున్న ఈ అరుదైన కళకు దక్కిన అతిపెద్ద గౌరవం మరియు మన ఊరికి గర్వకారణమైన వార్త: జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.కలెక్టర్ గారి ఆధ్వర్యంలో: జిల్లా కలెక్టర్ గారి నేతృత్వంలో అధికారికంగా జరిగే రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాల్లో ప్రదర్శన ఇవ్వడానికి మన బండారుపల్లి చిరుతల రామాయణం బృందం ఎంపికైంది.

**కళకు పునర్జీవం:**

ఈ ప్రభుత్వ వేడుకల్లో పాల్గొనడం ద్వారా మన గ్రామీణ కళకు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించడమే కాకుండా, రాబోయే తరాలకు ఈ సంస్కృతిని పరిచయం చేసే గొప్ప అవకాశం దక్కింది.ప్రాచీన జానపద కళలను కాపాడుకుంటూ, మన బండారుపల్లి కీర్తిని అధికారిక ఉత్సవాల్లో చాటబోతున్న మన గ్రామ కళాకారులందరికీ హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు! మీ చిరుతల చప్పుడు తెలంగాణ సంస్కృతి ఉత్సవాల్లో మారుమోగాలి అని తెలియజేశారు

## 42 ఏళ్ల నిష్కళంక సేవలకు ఘన సత్కారం

**పదవీ విరమణ పొందిన ఎస్ఐ**

**నరేందర్ రెడ్డికి జిల్లా పోలీస్ శాఖ ఘన వీడ్కోలు**

**వికారాబాద్ మీడియా టుడే మే 30: –** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని డిసిఆర్‌బి (ఱజ=దీ) విభాగంలో సబ్–ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)గా విధులు నిర్వహిస్తూ నేడు పదవీ విరమణ పొందిన నరేందర్ రెడ్డి గారికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై నరేందర్ రెడ్డి గారిని సత్కరించి జ్ఞాపికను అందజేశారు.





**యువ పోలీసులకు ఆదర్శప్రాయమైన సేవా ప్రస్థానం**

పోలీస్ శాఖలో కానిస్టేబుల్ (ౡజ)గా తన సేవలను ప్రారంభించి, ఎస్ఐ స్థాయి వరకు ఎదిగి సుమారు 42 సంవత్సరాల పాటు నిష్కళంకమైన సేవలు అందించిన నరేందర్ రెడ్డి గారిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో నాలుగు దశాబ్దాలకు పైగా సేవలు అందించడం సాధారణ విషయం కాదని, అది క్రమశిక్షణ, అంకితభావం, విధి నిర్వహణ పట్ల నిబద్ధతతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కానిస్టేబుల్ స్థాయి నుంచి ఎస్ఐ స్థాయికి చేరుకున్న ఆయన సేవా ప్రస్థానం నేటి యువ పోలీస్ సిబ్బందికి ఆదర్శప్రాయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం నరేందర్ రెడ్డి గారు కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డీఎస్పీ జానయ్య గారు, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ గారు, జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ ఆశోక్ గారు, డీపీఓ కార్యాలయ సిబ్బంది, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని నరేందర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బోర్నపల్లిలో పౌర హక్కుల దినోత్సవం



**రాయికల్–మీడియా టుడే–మే 30:**

రాయికల్ మండలం బోర్నపెల్లి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది. జాతి, మతం, లింగం, వర్గం వంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరికీ సమాన హక్కులు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పద్మయ్య, నాయకులు కొడిపెల్లి ఆంజనేయులు, కార్యదర్శి నరేష్, జిపిఓ నర్సయ్య, అంబేద్కర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట - అంగన్‌వాడీ బాట'ను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 30**

గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల సమగ్ర ఆరోగ్యం, పోషణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన "అమ్మ మాట – అంగన్‌వాడీ బాట" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రిక్షా కాలనీ నందు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "అమ్మ మాట – అంగన్‌వాడీ బాట" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభించే విభిన్న సేవలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు మన పిల్లల ప్రగతికి పునాది అని, చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు, తల్లుల సంరక్షణకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. "అమ్మ మాట – అంగన్‌వాడీ బాట" పథకం ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సేవల ప్రాధాన్యతను వివరించారు. గర్భిణీ స్త్రీలకు గర్భధారణ సమయం నుండి తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన సంపూర్ణ పౌష్టికాహారాన్ని, బలాన్నిచ్చే ఆహార పదార్థాలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లోపం లేకుండా అందించాలని పేర్కొన్నారు. అలాగే, ప్రసవానంతరం తల్లులు త్వరగా కోలుకోవడానికి, శిశువుకు అవసరమైన తల్లిపాలు సక్రమంగా అందేలా బాలింతలకు అవసరమైన ప్రత్యేక ఆరోగ్య సేవలను, పోషకాహారాన్ని సమకూర్చడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మరోవైపు, 6 నెలల వయస్సు నుండి 6 సంవత్సరాల లోపు ఉన్న చిన్న పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడేలా రుచికరమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతిరోజూ నిబంధనల ప్రకారం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నారులలో విద్యా పునాది బలంగా ఉండాలని, అందుకు అంగన్‌వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన నాణ్యమైన ప్రీ–స్కూల్ (పూర్వ ప్రాథమిక) విద్యను పక్కాగా అమలు చేయాలన్నారు. వీటితో పాటు, చిన్నారులను ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించడానికి సకాలంలో వేయాల్సిన అన్ని రకాల టీకాలను (ఇమ్యునైజేషన్), క్రమబద్ధమైన ఆరోగ్య పరీక్షలను వైద్య శాఖ సమన్వయంతో ఉచితంగా నిర్వహించాలని సూచించారు. బాలల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు ఒక బలమైన పునాదిగా పనిచేస్తూ, ఆరోగ్యకరమైన బాల్యానికి బాటలు వేయాలని ఆకాంక్షించారు. 'తెలంగాణ రైజింగ్' సంకల్పంలో భాగంగా సాగుతున్న ఈ సేవలలో ఏవైనా లోపాలున్నా, లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా ప్రభుత్వ ఉచిత చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్: 1098 ను (24 గంటలు) సంప్రదించవచ్చని తెలియజేశారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు కలెక్టర్ చేతుల మీదుగా ఆంగవాడి యూనిఫారం లను, 'విద్యా ఆరంభ సర్టిఫికెట్లను' అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, వార్డ్ కౌన్సిలర్ స్వాతి మంగేష్ దేవతలే, స్థానిక అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, పోషకులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్రప్రభ విలేకరి నెమ్మది వెంకటేష్ జన్మదిన వేడుకలు

**- ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**ఉప్పల్, మే 30 (మీడియా టుడే ప్రతినిధి):**

ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రభ విలేకరి నెమ్మది వెంకటేష్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శి నరసింహరెడ్డి, ఉపాధ్యక్షుడు సురేష్, ప్రవీణ్, ప్రశాంత్, సాంస్కృతిక కార్యదర్శి షేక్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొని నెమ్మది వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. జర్నలిజం రంగంలో నెమ్మది వెంకటేష్ మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు మీడియా ప్రతినిధులు పాల్గొని వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, మీడియా రంగంలో నెమ్మది వెంకటేష్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.




# పరిగి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం

**యూత్ కాంగ్రెస్ బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యం: ఎరగడపల్లి జగన్**





పరిగి మీడియా టుడే మే 30:– పరిగి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరగడపల్లి జగన్ ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గంలోని వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల స్థాయిలో యూత్ కాంగ్రెస్ కమిటీలను మరింత బలోపేతం చేసి పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ గ్రామ స్థాయి నుంచి సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి సేవలు అందించాలని సూచించారు.పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై యూత్ కాంగ్రెస్ నిరసనపెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు నిరసనగా పరిగి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్యాస్ సిలిండర్‌ను భుజాన మోసుకుంటూ, కారును తాడుతో లాగుతూ కేంద్ర ప్రభుత్వ ధరల పెంపు విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో సామాన్య ప్రజలు, రైతులు, యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు కూడా భారీగా పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యల పరిష్కారమే యూత్ కాంగ్రెస్ లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు.జై కాంగ్రెస్ పరిగి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్

# కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**జీఎంను కలిసిన అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు.**



**మణుగూరు,మే30( మీడియా టుడే):**

మణుగూరు, ఓసీ–4 దుర్గ కంపెనీ యాజమాన్యం విధుల నుంచి తొలగించిన ఐదుగురు కార్మికులను వెంటనే తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సింగరేణి మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు వై. రాంగోపాల్ ,పి. వీరభద్రం ,ఊకంటి ప్రభాకర్,జి. శ్రీను,ఆర్. మధుసూదన్ రెడ్డి ,ఆంగోత్ మంగీలాల్ ,అమీనుద్దీన్ మాట్లాడుతూ, కార్మికులు తమ వేతనాలు సకాలంలో చెల్లించాలని కోరినందుకు వారిని లక్ష్యంగా చేసుకుని ఉద్యోగాల నుంచి తొలగించడం అన్యాయమని విమర్శించారు.ఈ ప్రాంత ప్రజలు భూములు కోల్పోయి, కాలుష్య ప్రభావాన్ని భరిస్తున్నప్పటికీ, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ప్రైవేట్ కంపెనీలు స్థానికేతరులకు ఉద్యోగాలు ఇస్తున్నాయని ఆరోపించారు. కార్మికులు తమ న్యాయమైన హక్కులను కోరితే యాజమాన్యం వారిని అక్రమంగా విధుల నుంచి తొలగిస్తూ నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని అన్నారు.తొలగించిన ఐదుగురు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవడంతో పాటు, కంపెనీలో 80 శాతం ఉద్యోగాలను స్థానికులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం విఫలమైతే అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గద్దం వెంకటేశ్వర్లు, సురేందర్, రాంబాబు, అమీనుద్దీన్, వరదల సమ్మయ్య, అప్పారావు, సారబాబు, లింగరాజు, ఎండీ మున్వారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## దేగాం గ్రామంలో పనులకు పోటెత్తిన ఉపాధి హామీ కూలీలు

**భైంసా మే 30 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**




దేగాం గ్రామంలో ఉపాధి హామీ పనులు జోరుగా కొనసాగుతున్నాయి కూలీలు ఉదయం 6 గంటలకు పని ప్రదేశం లో చేరుకొని పనులు చేస్తున్నారు ఎండ తీవ్రంగా ఉండడం వల్లన 10 గంటలకే ఇంటికి తిరిగి వస్తున్నారు ఫీల్డ్ అసిస్టెంట్ దత్తు కూలీలకు ఫేస్ రికగ్నిషన్ మొబైల్ యాప్ ద్వారా ఉదయం 10 గంటలకు మళ్ళీ సాయత్రం 4 గంటలకు రెండు పూటలు ఫొటోలు తీస్తున్నారు పని చేసిన కూలీలు పది పదిహేను రోజులలో డబ్బులు పడుతున్నాయని కూలీలు అంటున్నారు ఎండాకాలంలో వ్యవసాయం పనులు లేక పోవడంతో ఉపాధి హామీ పనులు ఆసరాగా ఉందని పలువురు కూలీలు పేర్కున్నారు అడిగిన వారందరికీ పని కల్పిస్తున్నామని ఫీల్డ్ అసిస్టెంట్ దత్తు అన్నారు.గతేడాది కంటే ఈ సంవత్సరం కూలీల సంఖ్య పెరిగిందాని వారు అన్నారు.

## వికారాబాద్‌లో పోలీసుల స్పెషల్ డ్రైవ్ గంజాయి, అక్రమ మద్యం స్వాధీనం


**- తప్పిపోయిన బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు**




**వికారాబాద్ మీడియా టుడే మే 30:-**

వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, నేరాల నియంత్రణ మరియు శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా వికారాబాద్ డీఎస్పీ అంజయ్య గారి ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా పట్టణంలోని ఒక నిర్మానుష్య ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకొని, అతని వద్ద నుండి సుమారు రెండు గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఇందిరానగర్ కాలనీలో అక్రమంగా నిల్వ ఉంచిన 55 బీర్ బాటిళ్లు, 43 క్వార్టర్ మద్యం సీసాలను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు చేపట్టారు.రైల్వే స్టేషన్ వద్ద తప్పిపోయిన బాలుడి గుర్తింపు -- వాహన చోరీ కేసు నిందితుడు అదుపులోకిశాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, లాడ్జీలలో నిర్వహించిన తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా తిరుగుతున్న 15 సంవత్సరాల మైనర్ బాలుడిని పోలీసులు గుర్తించారు. విచారణలో అతను పెద్దేముల్ మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ అని, ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తేలింది. డీఎస్పీ అంజయ్య గారు తక్షణమే స్పందించి బాలుడి తల్లిదండ్రులకు సమాచారం అందించి, బాలుడిని సురక్షితంగా వారి చెంతకు చేర్చారు. దీంతో బాలుడి కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా పాపిలోన్ డివిజన్ బృందంతో కలిసి నిర్వహించిన తనిఖీల్లో హైదరాబాద్ వెళ్లేందుకు రైల్వే స్టేషన్ వద్ద వేచి ఉన్న నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన వాహన చోరీ కేసుకు సంబంధించిన పాత నేరస్థుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిపై సమగ్ర విచారణ కొనసాగుతోందని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ అంజయ్య గారు తెలిపారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో వికారాబాద్ ఎస్‌హెచ్ఓ రఘు కుమార్ గారు, క్యూఆర్టీ బృందం, వికారాబాద్ క్రైమ్ టీమ్, బ్లూకోల్ట్స్ సిబ్బంది మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరాల సందర్భముగా త్రివేణి సంగమంలో భక్తులను అలరించే అద్భుత కార్యక్రమాలు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/కాళేశ్వరంమీడియా టుడే మే 30**

:సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో భక్తులను అలరించే అద్భుత ఏర్పాట్లుసరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమం వద్ద ప్రభుత్వం మరియు సంబంధిత శాఖలు చేపట్టిన ప్రత్యేక ఏర్పాట్లు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పవిత్ర స్నానాల కోసం పెద్ద ఎత్తున తరలివస్తున్న భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకున్నారు.త్రివేణి సంగమం పరిసర ప్రాంతాలను శోభాయమానంగా తీర్చిదిద్దుతూ ప్రత్యేక సెట్టింగ్స్ ఏర్పాటు చేశారు. రంగురంగుల లైటింగ్ అలంకరణలు, భక్తి భావాన్ని పెంపొందించే ఆధ్యాత్మిక వాతావరణం, కళాత్మక నిర్మాణాలు సందర్శకులను ఆకట్టుకుంటు న్నాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో విద్యుత్ వెలుగుల మధ్య ఈ ప్రాంతం మరింత ఆహ్లాదకరంగా మారుతూ కనులపండువగా కనిపిస్తోంది.పున్నమి చంద్రుడి వెలుగులో త్రివేణి సంగమం మరింతఅందంగా దర్శనమివ్వడం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తోంది.పవిత్ర జలాలలో స్నానం చేస్తూ, దైవ దర్శనం చేసుకుంటూ భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోతున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయబడినాయి. తాగునీరు, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్య సదుపాయాలు, మార్గదర్శక బోర్డులు వంటి అన్ని అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచారు. అదనంగా ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక రవాణా ఏర్పాట్లు కూడా సమర్థంగా అమలు చేస్తున్నారు.ఈ సందర్భంగా అధికారులు భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ, సూచనలు అనుసరించాలని కోరారు. సరస్వతి అంత్య పుష్కరాలు ఆధ్యాత్మికంగా మాత్రమే కాకుండా సాంస్కృతికంగా కూడా గొప్ప అనుభూతిని అందిస్తున్నాయి.

# నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

**మహిళా వారోత్సవాలలో భాగంగా కలెక్టరేట్ లో మాక్ పార్లమెంట్ నిర్వహణ**

**జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి**



**నిజామాబాదు మే30 (మీడియా టుడే ప్రతినిధి)**

విద్యార్థి దశ నుండే బాలికలు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి సూచించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని కలెక్టరేట్‌లో శనివారం కిశోర బాలికలతో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన బాలికలు స్పీకర్, డిప్యూటి స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, శాసన సభ్యులు, ప్రతిపక్ష సభ్యుల పాత్రలను పోషిస్తూ సభా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా చట్ట సభలలో జరిగే సమావేశాల తీరును కళ్ళకు కట్టినట్లు ఆవిష్కరింపజేశారు. మహిళా సాధికారత, బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, ఉపాధి అవకాశాలు, సమాజ అభివృద్ధి తదితర అంశాలపై ఎమ్మెల్యేలుగా వ్యవహరించిన వారు ప్రశ్నలను లేవనెత్తగా, సంబంధిత శాఖల మంత్రుల పాత్రను పోషించిన బాలికలు సమాధానాలు తెలుపుతూ మహిళలు, బాలికల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. దాదాపు రెండు గంటలకు పైగా మాక్ పార్లమెంట్ సెషన్ అద్యంతం ఎంతో ఆసక్తిగా కొనసాగింది. చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించే ప్రజాప్రతినిధుల పాత్రలో బాలికలు ఎంతో చక్కగా ఇమిడిపోయి రాణించడం పట్ల కలెక్టర్ వారిని అభినందిస్తూ తన తరఫున పలువురికి ప్రత్యేక బహుమతులు అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించడం, సముచిత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, తాము ఆశించిన దానికంటే ఎంతో ఉత్తమంగా బాలికలు రాణించి మాక్ పార్లమెంట్ ను విజయవంతం చేశారని ప్రశంసించారు. బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిణతిని ప్రదర్శిస్తూ, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించు కోవాలని హితవు పలికారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన రీతిలో వినియోగించుకోవాలని, స్మార్ట్ ఫోన్లలో అనవసర విషయాలకు సమయం వృధా చేయకూడదని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యాల పరిరక్షణ కోసం తప్పనిసరిగా పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే నిస్సంకోచంగా అధికారుల దృష్టికి తేవాలని, భద్రతా పరమైన సమస్యలు ఎదురైనప్పుడు భరోసా కేంద్రాన్ని సంప్రదించవచ్చని సూచించారు. కాగా, తల్లిదండ్రులు పిల్లలను సమ దృష్టితో పెంచాలని, బాలికల పట్ల వివక్షను ప్రదర్శించకూడదని, వారు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రోత్సహించాలని హితవు పలికారు. బాలికల విద్యకు తల్లిదండ్రులు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల కేరళంలో అక్షరాస్యత 90 శాతానికి పైగా ఉందని, అదే స్ఫూర్తితో తెలంగాణాలో కూడా అక్షరాస్యతను గణనీయంగా వృద్ధి చెందేలా ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో తాము గమనించిన పలు సమస్యలు, ఇబ్బందుల గురించి బాలికలు ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తరపున తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.ఈ.ఓ అశోక్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, జిలా సంక్షేమ అధికారిణి పద్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**నియోజకవర్గానికి అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లు - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**



**మణుగూరు,మే30( మీడియా టుడే):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా మొదటి విడత ఇళ్ల నిర్మాణాల ప్రగతి, లబ్ధిదారుల ఎంపిక, నిధుల విడుదల తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు జూన్ 1వ తేదీ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభం కానుందని, పినపాక నియోజకవర్గానికి అదనంగా 2,000 ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుండగా, స్థలం లేని అర్హులకు స్థలంతో పాటు గృహ నిర్మాణ సహాయం కూడా ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రభుత్వం నిబంధనలను సరళీకృతం చేయడంతో నిర్మాణ పనులు వేగంగా పూర్తవుతున్నాయని, ఇప్పటికే అనేక మంది లబ్ధిదారులు తమ సొంత గృహాల్లో గృహప్రవేశాలు నిర్వహించుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు.రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నిర్మాణాల పురోగతిని జియో ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షిస్తూ, నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని సూచించారు. గిరిజనులు, నిరుపేదలు, అర్హులైన ప్రతి కుటుంబం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.

# ములుగు జిల్లా ప్రత్యేక వార్త

**మిల్లుల ఎదుట వడ్ల లారీల బారులు - కొనుగోళ్లు వేగవంతం!**

**ములుగు జిల్లా జీవంతరావుపల్లి మే30(మీడియా టుడే)**




ములుగు జిల్లా వ్యాప్తంగా యాసంగి ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. వాతావరణంలో వస్తున్న మార్పులు, అకాల వర్షాల ముప్పు పొంచి ఉండటంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. గత కొన్ని రోజులుగా వేధిస్తున్న రవాణా సమస్యలను అధిగమించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రంగంలోకి 70 ప్రత్యేక లారీలుధాన్యం తరలింపులో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఉండేందుకు అధికారులు లారీ అసోసియేషన్‌తో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. ఇందులో భాగంగా 70 లారీలను అత్యవసరంగా రంగంలోకి దించారు. ఐకేపీ మరియు సహకార కేంద్రాల్లో కాంటాలు పూర్తయిన వడ్లను వెంటనే మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేశారు. జీవంత్రావుపల్లి వద్ద కిలోమీటర్ల మేర క్యూకొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం భారీగా తరలివస్తుండటంతో, ములుగు సమీపంలోని జీవంత్రావుపల్లి రోడ్డులో గల బాయిల్డ్ రైస్ మిల్లుల ఎదుట లారీలు భారీగా నిలిచిపోయాయి. రాత్రి వేళల్లో సైతం పదుల సంఖ్యలో లారీలు రోడ్డుపైనే బారులు తీరి మిల్లుల్లో అన్‌లోడింగ్ కోసం వేచి చూస్తున్నాయి. రైతులు, అధికారుల ఊరటగతంలో రవాణా సౌకర్యం లేక కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం నిలిచిపోయి రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అయితే ఇప్పుడు రవాణా వేగవంతం కావడంతో రైతులు ఊపిరి పీల్చుకుంటున్నారు. మిల్లుల వద్ద త్వరగా అన్‌లోడింగ్ పూర్తి చేసి, వాహనాలను మళ్లీ కొనుగోలు కేంద్రాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలన ఎంపీడీవో విక్రమ్

**మర్కూక్ మే 30(మీడియా టు డే )**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో విక్రమ్ మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య తో కలిసి పరిశీలిచారు . ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు పేదకుటుంబాలకు ఆర్థిక భరోసా గా నిలుస్తున్నాయిఅని తెలిపారు. వేసవికాలంలో ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో కూలీలు ఇబ్బంది పడకుండా పనుల ప్రదేశాలలో త్రాగు నీరు నీడ ప్రథమ చికిత్స వంటి అవసరమైన సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పనులకు మరింత మంది కూలీలను ఆకర్శించి పనుల్లో వేగం పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కూలీలకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమం లో టెక్నికల్ అసిస్టెంట్స్ పంచాయతీ కార్యదర్శి నవ్య మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేగాం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**భైంసా మే 30 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



దేగాం గ్రామంలో శనివారం వెంకటేశ్వర మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ పద్మనాభయ్య మాట్లాడుతూ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చెడు అలవాట్లకు దూరంగా ఉంటే రోగాలు మన దగ్గర రావున్నారు. వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు వైద్య శిభిరం నిర్వహించినందుకు గ్రామ ప్రజలు సర్పంచ్ సిరం సుష్మరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం గ్రామ సర్పంచ్ వైద్యులకు వైద్య సిబ్బందికి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కు పంపిణీ



**మహబూబ్‌నగర్, మే30(మీడియా టుడే):-**

మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని ముందలితాండ గ్రామానికి చెందిన అనంతయ్య గత రెండు సంవత్సరాల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు సర్పంచ్ ఆంజ్యానాయక్ దృష్టికి రావడంతో ఆయన పరిగి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో వారు సకాలంలో స్పందించి ముఖ్యమంత్రి సహాయక నిధిని ద్వారా 36 రూపాయలు అందజేశారు. వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు అంజయ్య పటెల్, కాషా నాయక్, కేశవులు, జానీమియా, బాబాల్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అక్షరాస్యతకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది: సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం,మే 30(మీడియా టుడే)-:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని నిరక్షరాస్యలైన మహిళలను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్ లో వాలంటీర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సమైక్యాల ద్వారా వయోజనులను గుర్తించి వారికి వాలంటీర్ల ద్వారా చదువు నేర్పించటం జరిగిందన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలను పురస్కరించుకొని విద్యా విజయోత్సవం సందర్భంగా వాలంటీర్లకు ప్రభుత్వ సర్టిఫికెట్లను ప్రధానం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం దుర్గాప్రసాద్, మండల సమాఖ్య అకౌంటెంట్ జ్యోతి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు విజయరాణి,కోశాధికారి లత వివో లు, వాలంటీర్లు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## పంట వ్యర్థాల దహనంతో నెలసారం పర్యావరణానికి నష్టం

**వరి కొయ్యలకు నిప్పు పెడితే జరిమానా. సర్పంచ్ గొసుల రాజేష్**



**నడిగూడెం, మే 30(మీడియా టుడే)-:**

రైతులు వరి కొయ్యలు, ఇతర పంట విశేషాలను బహిరంగంగా కాల్చవద్దని సర్పంచ్ గోసుల రాజేష్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో శనివారం వరి కొయ్యలు కాల్చడంపై జరిగే నష్టాలను గూర్చి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోసుల రాజేష్ మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని, భూమిలోని పోషకాలు అంతమవుతాయని అన్నారు. వరి కొయ్యలను కాల్చకుండా వరి కొయ్యలను భూమిలో కలియ దున్నితే సేంద్రీయ కార్బన్ శాతం పెరిగి నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు దీంతో రైతుల రసాయన ఎరువుల వాడకం తగ్గడంతోపాటు దిగుబడులు పెరిగా అవకాశం ఉందని అన్నారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాయు కాలుష్యం, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.. గ్రామంలో ఎవరైనా వరి కోయలను కాలిస్తే జరిమానా విధిస్తామని , చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సురేష్ తో పాటు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు

# చట్టసభల పనితీరుపై విద్యార్థి దశ నుండే అవగాహన అవసరం

**- నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 30**

చట్టసభల పనితీరుపై విద్యార్థి దశ నుండే అవగాహన చెసుకోవలాని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మహిళా వారోత్సవాలు, స్నేహ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల నమూనా పార్లమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహిస్తున్న మాక్ పార్లమెంట్ ను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలు, చట్టసభల పనితీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో ఉత్తమ నాయకులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ నమూనా పార్లమెంట్‌లో విద్యార్థులు ప్రధానమంత్రి, స్పీకర్, ప్రతిపక్ష నాయకులు, కేంద్ర మంత్రుల పాత్రలను ఎంతో సమర్థవంతంగా పోషించారు. మహిళా స్నేహ కార్యక్రమంలో భాగంగా సమాజంలో మహిళల భద్రత, విద్య, సమాన హక్కుల సాధనపై సభలో బిల్లును ప్రవేశపెట్టి లోతుగా చర్చించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాల పాత్రల్లోని విద్యార్థులు వేసిన ప్రశ్నలకు, మంత్రుల పాత్రల్లోని విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు.నమూనా పార్లమెంట్ కార్యక్రమానికి సంబంధించి, కలెక్టర్, విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి పరిజ్ఞానాన్ని పరిశీలించారు. నమూనా పార్లమెంట్‌లో ఆసక్తిగా పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిఎం బ్రదర్స్ ఆసుపత్రి నిర్లక్ష్యం

**ఒకే ఆస్పత్రిపై వరుస వివాదాలు.. ప్రశ్నార్థకంగా మారుతున్న వైద్య సేవలు ?**

**గతంలో మృతి ఘటన.. - తాజాగా రోగి కాలు కోల్పోవడంతో మళ్లీ చర్చకు కేంద్రబిందువు**

**ఉన్నతాధికారుల చర్యలపై ప్రశ్నలు - సమగ్ర విచారణకు డిమాండ్**




**భద్రాద్రి కొత్తగూడెం / మే 30 వినోద్ మీడియా టుడే**

చుంచుపల్లి మండలం విద్యానగర్‌లోని పీఎం బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి మరోసారి వివాదాల కేంద్రంగా మారింది. తాజాగా ఓ రోగి చికిత్స అనంతరం కాలును కోల్పోయిన ఘటనపై కుటుంబ సభ్యులు ఆరోపణలు చేయడంతో, గతంలో ఇదే ఆస్పత్రిలో జరిగిన మరో ఘటనను స్థానికులు గుర్తు చేస్తున్నారు.స్థానికుల వాదనల ప్రకారం, గతంలో ఇదే ఆస్పత్రిలో చికిత్స కోసం వచ్చిన ఓ రోగి అనస్తీషియా ఇచ్చిన అనంతరం ప్రాణాలు కోల్పోయిన ఘటన జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ ఘటనపై అప్పట్లో కూడా పలు ప్రశ్నలు తలెత్తినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఆ ఘటనకు సంబంధించిన అధికారిక నివేదికలు, విచారణ ఫలితాలు లేదా బాధ్యత నిర్ధారణపై స్పష్టత లేదని సమాచారం.ఈ నేపథ్యంలో, సంవత్సరం వ్యవధిలోనే అదే ఆస్పత్రిలో మరో రోగి కాలు కోల్పోయిన ఘటన వెలుగులోకి రావడం స్థానికంగా చర్చనీయాంశమైంది. వరుసగా వెలుగులోకి వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆస్పత్రి నిర్వహణ, చికిత్స విధానాలు, పర్యవేక్షణ వ్యవస్థలపై ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి."గతంలో ఓ ప్రాణం పోయిందని ఆరోపణలు.. ఇప్పుడు మరో రోగి కాలు కోల్పోయాడు.. ఇన్ని ఆరోపణలు వచ్చినా సంబంధిత అధికారులు ఎందుకు సమగ్ర విచారణ చేయడం లేదు?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆస్పత్రికి సంబంధించిన గత ఘటనలు, ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన ఆరోపణలు, చికిత్స రికార్డులు, రిఫరల్ విధానం, వైద్య ప్రమాణాల అమలు వంటి అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించాలని స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై పాత్రికేయులు సంబంధిత డాక్టర్ ని వివరణ కోరడానికి ఆసుపత్రికి వెళ్లగా డాక్టర్ అందుబాటులో లేదని సంబంధిత ఆసుపత్రి వాళ్ళు చెప్పటం గమనార్హం. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న ఈ ఆసుపత్రి పై డాక్టర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆసుపత్రిని సీజ్ చేయాలని స్థానిక ప్రజలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

# పోలీస్ వ్యవస్థలో స్టాండరైజ్డ్ విధానాల అమలుకు అందరూ కృషి చేయాలి : డీజీపీ




**నిజామాబాదు మే30 (మీడియా టుడే ప్రతినిధి):**

రాష్ట్ర పోలీస్ శాఖలో సమర్థవంతమైన, పారదర్శకమైన , ప్రజా అనుకూలమైన సేవలను అందించేందుకు స్టాండరైజ్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపి) అమలుకు ప్రతి అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్, సూచించారు.నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు , పోలీస్ కమిషనర్లు మరియు ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డీజీపీ, పోలీస్ శాఖ పనితీరును మరింత మెరుగుపరిచే అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు అందిస్తున్న సేవలు, ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియ, బాధితులకు సహాయం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలలో ఏకరీతి విధానాలు పాటించాలని ఆదేశించారు.ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను వేగవంతంగా దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, అక్రమ కార్యకలాపాల అరికట్టడం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.అదేవిధంగా పోలీస్ స్టేషన్లలో రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాలపై మార్గనిర్దేశం చేశారు. ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా పారదర్శకంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ నిజామాబాద్ జిల్లా నుండి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, , అదనపు డీసీపీ అడ్మిన్ ఎన్. శుభం ప్రకాష్ , నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ సి.టి.సి ఏసీపి లు ప్రకాష్ , వెంకటేశ్వర్ రెడ్డి , శ్రీనివాస్ , మస్తాన్ అలీ , రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , మల్లేష్ , సి. సి. ఆర్. బి ఇన్స్పెక్టర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ సందర్భంగా మేనేజర్‌కు ఘన సన్మానం

**శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసిన ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది**



**మణుగూరు,మే30( మీడియా టుడే):**

మణుగూరు ఏరియా ఎంఎన్‌జీ ఓసీ మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు పదవీ విరమణ సందర్భంగా శనివారం ఎస్ అండ్ పీసీ ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధన, ఉద్యోగుల సంక్షేమం కోసం ఆయన అందించిన సేవలను సెక్యూరిటీ సిబ్బంది కొనియాడారు. తన పదవీకాలంలో ఉద్యోగులు, కార్మికులు, సెక్యూరిటీ సిబ్బందితో సత్సంబంధాలు కొనసాగిస్తూ సమస్యల పరిష్కారంలో చొరవ చూపిన అధికారిగా మంచి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. క్రమశిక్షణ, బాధ్యతాయుత విధి నిర్వహణ, మానవీయ దృక్పథంతో పనిచేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని పలువురు అభిప్రాయపడ్డారు. తనకు అందించిన గౌరవానికి స్పందించిన బైరెడ్డి వెంకటేశ్వర్లు, ఉద్యోగ జీవితంలో తనతో కలిసి పనిచేసిన అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, సెక్యూరిటీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతోనే తన బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించగలిగానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ అండ్ పీసీ జూనియర్ ఇన్‌స్పెక్టర్ బి. విజయేందర్‌తో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొని, పదవీ విరమణ అనంతరం కూడా ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటూ సమాజ సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ సభ్యులు కె.భరత్, పొదిల వీరబాబు, ఎన్ సుధాకర్,రవి,రాజశేఖర్,సాయిరాం, మోతీలాల్,యాకూబ్ పాషా,విశ్వేశ్వరరావు,శేఖర్ బాబు,రమేష్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కోయ్యలను బహిరంగ వ్యర్థాలను కాల్చవద్దు

## సర్పంచి పాలకి సురేష్




**కోదాడ, మే 30 (మీడియా టుడే)–:** పొలాలలో వరి కొయ్యలను గ్రామంలోని బహిరంగ వ్యర్థాలను తగలబెట్టొద్దని సర్పంచి పాలకి సురేష్ అన్నారు. మండల పరిధిలోని దోరకుంట గ్రామపంచాయతీ కార్యాలయం నందు శనివారం సర్పంచి పాలకి సురేష్ అధ్యక్షతన గ్రామంలో వరి కాల్చవద్దు, బహిరంగ వ్యర్థాలు కాల్చవద్దు అనే అంశంపై గ్రామసభ నిర్వహించి రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో సూర్యనారాయణ, ఎమ్మార్వో సంతోష్ కిరణ్ లు పాల్గొని మాట్లాడుతూ రైతులు వారి పంట కోసిన తర్వాత వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వలన భూసారంలో ఉన్న సూక్ష్మజీవులు చనిపోయి పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. ఈ వేసవికాలంలో నిప్పు పెట్టడం వలన పంట పొలాలకే కాక పచ్చని చెట్లు తో పాటు గ్రామాలలో ఇండ్లు పొలాలలో మామిడి తోటలు బోర్లు గడ్డివాములు దగ్ధమవుతున్నాయని కావున ఎవ్వరు కూడా బహిరంగ వ్యర్థాలకు వరి కొయ్యలకు నిప్పు అంటించరాదని అలా అంటించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ ప్రశాంతి, అగ్రికల్చర్ ఆఫీసర్ మహేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్

## నూతన దరఖాస్తులు ఆహ్వానం

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 30**

చిన్నంబావి:మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహంలో నూతన విద్యార్థుల ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.జూన్ 12 తేదీన హాస్టల్ పునః ప్రారంభం అవుతున్నందున ప్రస్తుత విద్యా సంవత్సరంలో 3 నుంచి 10 వరకు చదివే విద్యార్థులు ప్రవేశానికి అర్హులు.ఆధార్,రేషన్ కార్డు, కులం సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు,ఆదాయం ఒరిజినల్ సర్టిఫికెట్ తో పాటు 2 పాసుపోర్టు సైజు ఫోటోలు అవసరం.ప్రవేశ దరఖాస్తులు హాస్టల్ లో ఉచితంగా లభిస్తాయి.ప్రవేశం పొందాలని ఆసక్తి ఉన్న విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న స్కూల్ నుంచి టి.సి తీసుకొచ్చి కొప్పునూర్ స్కూల్లో జాయిన్ కావాలి.జాయిన్ అయిన తర్వాత జాయిన్ అయినట్టు సాక్షంగా జాయిన్ అయిన స్కూల్ నుంచి ఒరిజినల్ బోనెఫైడ్ సర్టిఫికెట్ హాస్టల్లో అందజేయాలి.కొప్పునూర్ హాస్టల్లో చేరాలనుకున్న విద్యార్థి కొప్పునూర్ కి 5 కిలోమీటర్ల పైబడి దూరం ఉండాలి.హాస్టల్లో చేరిన విద్యార్థికి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజన,వసతి సదుపాయాలు,సాయంత్రం వేళ స్నాక్స్,ప్రతినెలా కాస్మెటిక్ చార్జెస్ తో పాటు ఇతరత్రా అనేక సదుపాయాలు కల్పించబడును. ఎప్పటిలాగే ఈ సంవత్సరంలో కూడా ఎస్ఎస్సీ పరీక్షలలో హాస్టల్ విద్యార్థులు నూటికి నూరు శాతం మంచి మార్కులతో విజయకేతనం ఎగురవేశారు. జడ్.పి.హెచ్.ఎస్ కొప్పునూర్ లో సైతం స్కూల్ టాపర్ మన హాస్టల్ విద్యార్థి కావడం గర్వకారణం .ఇక్కడ పుష్టికరమైన భోజన,వసతి సౌకర్యాలతో పాటు విద్యాభ్యాసం కూడా నాణ్యత కలిగి ఉంది. కేవలం స్కూల్ బోధనే కాకుండా ఉదయం, సాయంత్రం వేళలలో నిష్ణాతులైన ట్యూటర్స్ చేత హాస్టల్ లోనే ప్రత్యేక బోధన ఉంటుంది.ఇట్టిసదవకాశన్ని అర్హులైన విద్యార్థులందరు వినియోగించుకోవాలని ఇంచార్జి వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో కోరారు.





# 28వ వార్డులో పెన్షన్ ప్రత్యేక శిబిరం విజయవంతం



**వరంగల్ జిల్లా బ్యూరో మే30,మీడియా టుడే.** నర్సంపేట మున్సిపాలిటీ 28వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి జూలూరి రోజా రాణి ఆధ్వర్యంలో శివ ఆంజనేయ స్వామి ఆలయ మండపంలో నిర్వహించిన పెన్షన్ కొనసాగింపు మరియు కొత్త పెన్షన్ దరఖాస్తుల ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ శిబిరంలో పాత పెన్షన్ లబ్ధిదారులకు అవసరమైన కంటి గుర్తింపు, ముఖ ఛాయాచిత్రం నవీకరణ ప్రక్రియ నిర్వహించగా, మొత్తం 65 మంది లబ్ధిదారులు తమ పెన్షన్ కొనసాగింపుకు సంబంధించిన నవీకరణ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. అలాగే కొత్తగా పెన్షన్‌కు అర్హులైన 46 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ జూలూరి రోజా రాణి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం మరియు సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అందేలా భవిష్యత్తులో కూడా ఇటువంటి ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు."28వ వార్డు ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటాం.. సేవయే మా లక్ష్యం – ప్రజల సంతోషమే మా బలం" అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, వార్డు అధికారి శ్రీకాంత్, మున్సిపల్ పన్ను వసూలుదారు నరేందర్, గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ప్రతినిధి మాధవితో పాటు ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించిన మున్సిపల్ సిబ్బందికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కార్యక్రమానికి హాజరై సహకరించిన వార్డు ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

**ముఖ్య గమనిక:**

ఏదైనా కారణాల వల్ల ఈరోజు నిర్వహించిన శిబిరానికి హాజరు కాలేకపోయిన పెన్షన్ లబ్ధిదారులు లేదా దరఖాస్తుదారులు తప్పనిసరిగా వచ్చే రెండు నుంచి మూడు రోజుల్లోపు 28వ వార్డు అధికారి శ్రీకాంత్‌ను కలిసి అవసరమైన వివరాలు సమర్పించాలని సూచించారు. లేకపోతే పెన్షన్ నిలిచిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విఘ్నేష్, యువ సభ్యులు గోస్కుల సందీప్, సంగెపు తేజ, భారతీయ జనతా యువ మోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, కాసుల గణేష్, తరుణ్ సాయి, పార్టీ కార్యకర్తలు మరియు 28వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నిఘా నీడలో ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలు

**101 సీసీ కెమెరాల ఏర్పాటుతో భద్రతకు మరింత భరోసా**

**నేరాల నియంత్రణలో,కేసుల చేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం.**

**ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం**

**సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందగా ముందుకు రావాలి**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 30**

శనివారం రోజున ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన 101 సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమనికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే . ముఖ్య అతిథిగా పాల్గొని సీసీ కెమెరాలు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ... నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఒక్క సీసీ కెమెరా100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నేరాలను అరికట్టడంతో పాటు నేరాలకు పాల్పడిన నిందితులను త్వరితగతిన గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో పోలీసు శాఖ ముందంజలో సాగుతోందని తెలిపారు.సీసీ కెమెరాలు, డిజిటల్ నిఘా వ్యవస్థలు, ఆధునిక దర్యాప్తు పద్ధతుల ద్వారా నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతోందన్నారు. ప్రజలు,వ్యాపారస్థులు,ప్రజాప్రతినిధులు స్వచ్ఛందగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని,తద్వారా పట్టణాల్లో , గ్రామాల్లో సంచరించే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం,నేరాలకు పాల్పడిన వ్యక్తులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతోనే సమాజంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయన్నారు.ముస్తాబద్ మండలం తో పాటుగా గ్రామాల్లో స్వచ్ఛందగా ముందుకు వచ్చి 101 సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన ధాతలను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ నాగేశ్వరరావు, ఎస్.ఐ గణేష్ , ప్రజాప్రతినిధులు , సన్ రైస్ సీసీ కెమెరాల కంపెనీ సభ్యులు , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జబస్వాపూర్ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్‌కు ఘన వీడ్కోలు

**జగదేవ్ పూర్ : మే 30, (మీడియా టూడే)**



జగదేవ్ పూర్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ బదిలీ కావడంపై శనివారం గ్రామంలో వీడ్కోలు సమావేశాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆలేటి కవిత లోలాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.గ్రామ అభివృద్ధిలో ప్రశాంత్ అందించిన సేవలను ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన చూపిన చొరవ, ప్రజలతో ఉన్న అనుబంధం మరువలేనివని స్పష్టం చేశారు. అనంతరం బదిలీపై వెళ్తున్న కార్యదర్శిని సర్పంచ్ ఆలేటి కవిత, పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, ఉప సర్పంచ్ యాదగిరి, వార్డు సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భావోద్వేగంతో ఆయనకు వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్,బంగారు రెడ్డి ,ఆశ వర్కర్లు ,అంగన్వాడి టీచర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# శని ఆది సోమవారాలల్లో అధిక సంఖ్యలో భక్తులు పుష్కర స్నానాలు చేసేందుకు వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం విధుల పట్ల అప్రమతంగాఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 30 :** సరస్వతి అంత్య పుష్కరాలకు శని, సోమవారాల్లో అధిక సంఖ్యలో భక్తులు పుష్కర స్నానాలు చేసేందుకు వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.పుష్కర ఘాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సేవలు, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఎండల నుండి రక్షణ చర్యలు తదితర అంశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. రద్దీ ఉండే ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో వాహనాలు రద్దీ, ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. వాహనాలు క్రమబద్ధీకరణ, రద్దీ నియంత్రణకు పోలీసు, రవాణా, దేవాలయంలో భక్తులు క్యూ పాటించుట, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతి రాజ్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎండ దృష్ట్యా భక్తులు తెల్లవారుజాము నుండే వచ్చే అవకాశం ఉందని అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన విధుల్లో అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

# కెరమెరి లో జీసీసీ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రం



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే30 ( మీడియా టుడే ):** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలోని ఆదివాసి భవనంలో ఆదివారం నాడు జొన్నల కొనుగోలు కేంద్రంను ప్రారంభించనున్నట్లు గిరిజన సహకార సంస్థ (జీసీసీ) డివిజనల్ మేనేజర్ గుడిమల్ల సందీప్ కుమార్ పేర్కొన్నారు. శనివారం నాడు కెరమెరి మండల కేంద్రంలోని ఆదివాసి భవనం వద్ద చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.రైతులు తమ జొన్నలను కొనుగోలు కేంద్రానికి తీసుకురావచ్చు అని ఎకరానికి పది క్వింటాల చొప్పున ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలకు రూ. 3,699/– గా ఉందని, మధ్య దళారులకు అమ్ముకొని రైతులు నష్టపోవద్దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ తారాచంద్, జీసీసీ సిబ్బంది సత్యనారాయణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా చేస్తున్న పలు వాహనాల స్వాధీనం

**–మీడియా టుడే ప్రతినిధి**

**నిజామాబాద్ జిల్లా మే 30 :**



శనివారం సాయంత్రం మూడు గంటలకు మగ్గిడి గ్రామ శివారులోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో ప్రభుత్వము నుండి ఎటువంటి అనుమతి లేకుండా ప్రభుత్వ నియమాలకు వ్యతిరేకంగా ఎటువంటి సంబంధిత శాఖ నుండి అనుమతులు లేకుండా అక్రమంగా వాహనాల్లో మొరం తరలిస్తుండగా మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ మూడు జెసిబిలు, ఒక టిప్పర్,6 ట్రాక్టర్లు లను స్వాధీన పరుచుకున్నామని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

# పేకాట స్థావరంపై చీతా ఫోర్స్ మెరుపు దాడి

**–మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 30 :**



శనివారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు , సీసీఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీతా ఫోర్స్ సిబ్బంది అక్రమ కార్యకలాపాల నిర్మూలనలో భాగంగా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంతెన గ్రామంలో మెరుపు దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంతెన గ్రామంలోని గురుడు కాపు సంఘం భవనంలో కొందరు వ్యక్తులు అక్రమంగా పేకాట నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న చీతా ఫోర్స్ బృందం వెంటనే అక్కడికి చేరుకొని ఆకస్మికంగా తనిఖీలు చేపట్టింది. పోలీసులు దాడి నిర్వహించిన సమయంలో పలువురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. ఈ దాడిలో మొత్తం 9 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 10 మొబైల్ ఫోన్లు, 3 కార్లు , 1 మోటార్ సైకిల్ రూ. 4,880 నగదును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాలు, మొబైల్ ఫోన్లు నిందితులను తదుపరి విచారణ , చట్టపరమైన చర్యల నిమిత్తం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో కు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ పేకాట, జూదం వంటి అక్రమ కార్యకలాపాలు కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీయడంతో పాటు సామాజిక శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. అక్రమ పేకాట, జూదం, మద్యం, మాదకద్రవ్యాలు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

## ధాన్యం దిగుమతిలో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి మీడియా టుడే మే 30:**
ధాన్యం దిగుమతుల్లో వేగం పెంచాలి -- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లాలో ధాన్యం దిగుమతుల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం కాటారం మండలం రేగులగూడెంలోని రుద్ర జిన్నింగ్ మిల్, మీనాక్షి ఆగ్రో జిన్నింగ్ మిల్‌లలో జరుగుతున్న ధాన్యం దిగుమతి ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, వారి పంటకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం దిగుమతులలో జాప్యం లేకుండా అవసరమైన హమాలీలను అందుబాటులో ఉంచి అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. లారీల కొరత తలెత్తకుండా ఉండేందుకు ఇసుక రవాణాకు ఉపయోగించే లారీలను కూడా ధాన్యంరవాణాకువినియోగించాలని తెలిపారు. ఈ మేరకు టీఎస్ఎండీసీ ప్రాజెక్టు అధికారి రామకృష్ణకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఇసుక రవాణా లారీల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ధాన్యం నిల్వల కోసం రైస్ మిల్లులతో పాటు అదనంగా ఐదు ప్రాంతాల్లో గోదాములు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని వెంటనే కాంటా నిర్వహించి, ఆలస్యం చేయకుండా లారీల ద్వారా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కీలకమైన ట్యాబ్ ఎంట్రీలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం సేకరణ, రవాణా, నిల్వ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎం రాములు, తహశీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

**రాయికల్-మీడియా టుడే-మే 30:**



రాయికల్ మండలం వడ్డెర కాలని గ్రామపంచాయతీలో సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలోకి పిల్లలను పంపాలని ప్రీస్కూల్ విద్య పిల్లల భవిష్యత్తుతో పునాదిలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దివ్య జ్యోతి, వార్డు సభ్యులు రాజేశ్వరి, అంగన్వాడి టీచర్ బియ్యని సుజాత, కారోబార్ జలంధర్, వివో రోజా, కమల, లతికా, రమేష్ , విజయ, లక్ష్మీ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో**
రాయికల్ పట్టణంలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ రెండు సంవత్సరాల ఆరు నెలలు నిండిన ప్రతి ఒక్క పిల్లలని అంగన్వాడి కేంద్రానికి పంపాలని సూచించారు. అంగన్వాడిలో చేర్పించే ముందు పిల్లలకి విద్యారంభ దశ అనే సర్టిఫికెట్ ఇస్తూ వారి ప్రీస్కూల్ ప్రవేశ తేదీని...అంగన్వాడి నుండి స్కూలుకి వెళ్లే తేదీని సర్టిఫికెట్ ద్వారా అందజేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఉప్పుల రమాదేవి, మిట్టపల్లి పద్మ, డికొండ ఉమాదేవి, ప్రీస్కూల్ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండల వేళ ప్రభుత్వ ఆసుపత్రిలో తాగునీటి కష్టాలు

**మూడు రోజులుగా చలివేంద్రంలో నీరు లేక రోగులు, ప్రజల అవస్థలు**

**- వెంటనే చర్యలు తీసుకోవాలని గూడూరు సందీప్ డిమాండ్**



**వరంగల్ జిల్లా బ్యూరో మే 30:మీడియా టుడే.**
నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రంలో గత మూడు రోజులుగా తాగునీరు అందుబాటులో లేకపోవడంతో రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి వందలాది మంది రోగులు చికిత్స కోసం వస్తుంటారని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఎండల తీవ్రత అధికంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, అత్యవసర చికిత్స కోసం వచ్చే రోగులు మరియు వారి సహాయకులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో శుద్ధమైన తాగునీరు లేకపోవడం విచారకరమన్నారు. మూడు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో రోగులు బయట దుకాణాల నుంచి నీటి సీసాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయిస్తుండగా, వారికి కనీస అవసరమైన తాగునీరు కూడా అందకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి చలివేంద్రంలో తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని గూడూరు సందీప్ డిమాండ్ చేశారు. వేసవి కాలం ముగిసే వరకు నిరంతరంగా శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యాలకు సంబంధించిన సమస్యల విషయంలో అధికారులు మరింత బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణిని వీడి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.-- గూడూరు సందీప్‌బీజేపీ పట్టణ అధ్యక్షుడు, నర్సంపేట

## వరికొయ్యలు కాల్చకుండా పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత

**సర్పంచి మందుల నాగయ్య - :వరి కొయ్యలు కాల్చితే 5000 నుండి 25000 వరకు జరిమానా - ఎస్సై గోపాల్ రెడ్డి**



**కోదాడ, మే 30 (మీడియా టుడే)-:**
రైతులు వరి పంట కోసిన తర్వాత పొలం పై ఉన్న వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని, అందువల్ల ఎవరు వరి కొయ్యలను తగలబెట్టవద్దని సర్పంచి మందుల నాగయ్య, రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి, ఏవో రజిని అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో వరి కొయ్యలను తగలబెట్టకుండా రైతులకు అవగాహన కార్యక్రమని వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచి మందులు నాగయ్య రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ వరికోయ్యలు తగలబెడితే భూమి సారవంతం కోల్పోతుందని, అనంతరం దుక్కి దున్నినప్పటికీ గుల్లగా మారదని, దీనివల్ల పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. సాంద్రత పెంచుకునేందుకు అధిక ఎరువులు వాడాల్సి వస్తుందని ఆ భారం కూడా రైతుల పైన పడుతుందని తెలిపారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు, రహదారులపై వెళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు వస్తాయని, వరి కొయ్యల వల్ల పక్కన ఉన్న చెట్లు, ఇతర విలువైన వస్తువులు పరికరాలు తగలబడే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఎట్టి పరిస్థితులలో వరి కోయ్యలను తగలబెట్ట వద్దన్నారు. రైతులు వరికొయ్యలను తగలబెట్టకుండా ఉండేందు కుగాను వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వరి కొయ్యలు తగలబెట్టడం వలన ప్రమాదాలు సంభవించినప్పుడు బాధ్యులపై చట్టపరమైన చర్యలుతో పాటు 5000 వేల నుండి 25000 వేల వరకు జరిమానా విధిస్తారని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమం లో ఏవో రజిని, ఏఈఓ సల్మా, గ్రామ ఉపసర్పంచ్ ఈర్ల జై సింహా రెడ్డి, గుడిబండ గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి, రైతులు ఈర్ల నరసింహారెడ్డి, ప్రసాద్ రెడ్డి, మాదాసి నాగరాజు, ఇస్సాకు, సోమపంగు శ్రీను, పున్నయ్య, పసుపులేటి గురవయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది ఆశాలు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# కాలుష్య కాటుకు రైతు కన్నీరు

**చెరువు నీరు తాగిన గేదెకు పిండం పడిపోయిందని ఆరోపణ**

**ఆయ్యమ్మ చెరువు కట్ట తెంపివేతతో ఖాజీపల్లి ధర్మి చెరువులోకి కలుషిత జలాలు**

**పీసీబీ, జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యమే కారణమంటున్న గ్రామస్థులు**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో మే 30.**
పరిశ్రమల కాలుష్యం, అధికారుల నిర్లక్ష్యం, రైతుల దురదృష్టం కలిసివస్తే గ్రామీణ జీవన వ్యవస్థ ఎంత దెబ్బతింటుందో ఖాజీపల్లి ఘటన మరోసారి చాటిచెప్పింది. గడ్డపోతారం ఆయ్యమ్మ చెరువు కట్ట తెంపివేయడంతో అందులో నిల్వ ఉన్న కాలుష్య జలాలు ఖాజీపల్లి ధర్మి చెరువులోకి చేరాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మండుతున్న ఎండల్లో దాహంతో ఉన్న పశువులు ఆ నీటిని తాగుతుండగా, ఖాజీపల్లికి చెందిన రైతు చిట్ల జగన్ గర్భిణి గేదెకు పిండం పడిపోయిందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. పాల వ్యాపారమే జీవనాధారంగా కొనసాగిస్తున్న చిట్ల జగన్ కుటుంబం ఈ ఘటనతో తీవ్ర ఆర్థిక, మానసిక వేదనకు గురైంది. ఎంతో ఆశగా పెంచుకున్న గేదె గర్భాన్ని కోల్పోవడంతో రైతు కుటుంబం కన్నీటి పర్యంతమైంది. పశువైద్య నిపుణులతో పాటు సంబంధిత శాఖలు ఘటనపై విచారణ చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**పీసీబీ అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన శూన్యం**
ఆయ్యమ్మ చెరువులోకి చేరుతున్న కాలుష్య జలాలపై గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు, రెవెన్యూ యంత్రాంగం, ఇతర శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అంటున్నారు.

**పశువులకే కాదు ప్రజలకూ ముప్పే**
చెరువుల్లోకి చేరుతున్న కలుషిత జలాలు పశువుల ఆరోగ్యానికే కాకుండా భూగర్భ జలాలు, వ్యవసాయ భూములు, ప్రజల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నీటి నమూనాలను సేకరించి ప్రయో గశాల పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

**పరిహారం ఇవ్వాలి**
బాధిత రైతు చిట్ల జగన్‌కు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, గేదెకు పిండం పడిపోవడానికి కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. కాలుష్య జలాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. "పశువులు బలైతే స్పందిస్తారా... మనుషుల ప్రాణాలు పోయాక చర్యలా?" అంటూ అధికారుల తీరుపై ఖాజీపల్లి గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఉన్నత చదువులు అభ్యసించాలి

**అనుకున్న ఉద్యోగాలు, రంగాల్లో స్థిరపడాలి**

**సోషల్ మీడియాను పరిమిత స్థాయిలో వినియోగించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - హాజరైన ఎస్పీ మహేష్ బి గితే**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 30**
ప్రతి విద్యార్థిని ఉన్నత చదువులు అభ్యసించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల కింద స్నేహ (సేఫ్టీ, న్యూట్రిషన్, ఎంపవర్ మెంట్ అండ్ హెల్త్ ఫర్ అడో లేస్సెంట్) సంఘాల సభ్యుల ద్వారా మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. ఈ సందర్భంగా స్నేహ సంఘాల విద్యార్థులు అధికార పార్టీ. ప్రతిపక్ష పార్టీగా ఏర్పడి స్పీకర్ సమక్షంలో పలు అంశాలపై చర్చించారు. బాల్య వివాహాల నిర్మూలన, బాలికల హక్కులు, విద్య, వివిధ సామాజిక అంశాలపై సుదీర్ఘ చర్చ చేశారు. అందరికీ ఆయా అంశాలపై అవగాహన వచ్చేలా చక్కగా వివరించారు. అమ్మకు అక్షరమాల కింద చదువు నేర్చుకున్న వారిని సన్మానించారు. మాక్ పార్లమెంట్ లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి నగదు, షీల్డ్ అందించి.. అభినందించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6 వ తేదీన 99 రోజుల కార్యాచరణ ప్రకటించారని గుర్తు చేశారు. జూన్ 12 వ తేదీ వరకు 10 థీమ్ లతో వివిధ



శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి తాము ఎక్కడి నుంచి వచ్చినా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు కలెక్టర్లు, ఎస్పీలు, ఇస్రో, నాసా శాస్త్రవేత్తలుగా, డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రొఫెసర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, పుస్తకాలకు దగ్గరగా ఉండాలని సూచించారు. అనుకున్న ఉద్యోగాలు, రంగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు షేర్ చేయవద్దని తెలిపారు. పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని, బెల్లం, ఖర్జూర, కోడిగుడ్లు, కూరగాయలు తినాలని సూచించారు. ప్రోటీన్, విటమిన్స్ ఎక్కువ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు డ్రాప్ ఔట్ కావద్దని, ఉన్నత విద్యాభ్యాసం చేయాలని సూచించారు. స్నేహ సంఘాల విద్యార్థులు ఆరోగ్య, ఆర్థిక, తమకు వచ్చే సమస్యలపై చర్చించాలని తెలిపారు. ఆర్థిక విషయాలపై అవగాహన పొందాలని, బ్యాంక్ అకౌంట్ తీయడం, ఆర్థిక నిర్వహణపై నేర్చుకోవాలని సూచించారు. స్నేహ సభ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని
జిల్లా కలెక్టర్ తెలిపారు.

**షి టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి**
మహిళలు, యువతులు, బాలికలు షి టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ మహేష్ బి గితే పిలుపు నిచ్చారు. స్కూల్, కాలేజ్, పని చేసే చోట మహిళలు, విద్యార్థినులు ఏమైనా ఇబ్బందులు ఎదురుకుంటే షి టీమ్ నంబర్ 87126 56425 నంబర్లో సంప్రదించాలని సూచించారు. భరోసా కేంద్రం ద్వారా లీగల్, వైద్య సహాయం, మానసిక కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని తెలిపారు. సోషల్ మీడియా ఖాతాలు పబ్లిక్ కాకుండా .. ప్రైవేట్ గా పెట్టుకుని వినియోగించాలని ఎస్పీ సూచించారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి రజిత, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతతో చింతలూ



**రాయికల్-మీడియా టుడే-మే 30:**
రాయికల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గుంతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి పైపులైను వాలు మరమ్మత్తు పనుల కోసం గుంత తవ్వి వారం రోజులైనా ఇప్పటికి పనులు పూర్తి కాకపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీ ఉండే రోడ్డులో ప్రమాదాలు జరుగకుండా పనులు తొందరగా పూర్తి చేయవలసిన బాధ్యత సంబదింత అధికారులపై ఉంది.

## లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

**రాయికల్-మీడియా టుడే-మే 30:**
రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో... ఎస్సి యాక్షన్ ప్లాన్ కింద టు వీలర్, త్రి వీలర్ కొరకు... ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన కేటగిరిలో దరఖాస్తు చేసుకున్న వారికి జూన్ 1న ఉదయం 11గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయబడునని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. కావున దరఖాస్తు దారులందరు ఇంటర్వ్యూకు హాజరు కాగలరని కోరారు.

# రక్షణ కల్పించాలని వినతి




**రాయికల్-మీడియా టుడే-మే 30:**
రాయికల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్ లో శనివారం మైతాపూర్ వార్డు సభ్యులు సిసి రోడ్డు పనులు అడ్డుకుంటున్న వారి నుండి రక్షణ కల్పించాలని తహశీల్దార్ నాగార్జునకు, ఎస్సై సుధీర్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గన్నెగుట్ట కనకదుర్గమ్మ ఆలయానికి సిమెంట్ రోడ్డు పనులు జరుగుతు సమయంలో అక్కడే ఉన్న వారు ఆలయానికి దారి లేదని ఏందుకు పనులు చేస్తున్నారని బెదిరింపులకు పాల్పడుతున్నారని అధికారులు రక్షణ కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొంగ ప్రణయ్, వార్డు సభ్యుల బుస గంగామల్లయ్య, భూపెల్లి పరమేష్, తొగిటి నవీన్ కుమార్, నాయకులు అనుమల్ల సత్యనారాయణ, కొల్ల కృష్ణరెడ్డి, పాలడుగు లింగారెడ్డి, నాగిరెడ్డి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడు అంతరం సాయి జన్మదిన వేడుకలు



**నారాయణఖేడ్:** పట్టణంలోని మంగల్పేట్‌కు చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు అంతరం సాయి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, స్నేహితులు, పార్టీ నాయకులు కలిసి కేక్ కట్ చేసి సాయికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకల సందర్భంగా పట్టణంలో నిర్వహిస్తున్న లక్ష్మీ సుదర్శన యాగంలో పాల్గొన్న అంతరం సాయి అన్నదాన కార్యక్రమంలో సేవలందించి భక్తులకు భోజనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరిశెట్టి, వైద్యనాథ్ పటేల్, పాత్రికేయులు ప్రతాప్, సంగన్న, సోమ సాయిలు తదితరులు పాల్గొని అంతరం సాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బదిలీపై వెళుతున్న కార్యదర్శికి ఘన సన్మానం

**అనంతగిరి మే 30 మీడియా టుడే -:**



బదిలీపై వెళుతున్న ఖానాపురం గ్రామ కార్యదర్శి అక్షయ తేజ ను గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. విధుల నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, సిబ్బందితో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఆదర్శవంతమైన సేవలు అందించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపేంద్ర, సిబ్బంది ఏడుకొండలు, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు ఉచిత నైపుణ్య శిక్షణలు

.. జూన్ 5న కలెక్టరేట్‌లో అవగాహన సదస్సు

.. అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలి: జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పద్మజ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (మే 30):**
తెలంగాణ గిరిజన సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్) ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన గిరిజన నిరుద్యోగ యువతీ యువకుల కోసం వివిధ రంగాల్లో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎన్. పద్మజ ఒక ప్రకటన లో శనివారం తెలిపారు. శిక్షణా కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు జూన్ 5న ఉదయం 11 గంటలకు శామీర్‌పేట్ మండలం అంతాయిపల్లిలోని కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అగ్రికల్చర్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ (ఏఎఫ్‌సీ), అపారెల్ మేడ్-అప్స్ అండ్ హోమ్ ఫర్నిషింగ్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ (ఏఎంహెచ్‌ఎస్ఎస్‌సీ), అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఏఎస్‌సీఐ), బ్యూటీ అండ్ వెల్‌నెస్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎన్ఐ-ఎంఎస్ఎంఈ), టూరిజం అండ్ హాస్పిటాలిటీ స్కిల్ కౌన్సిల్ (టిహెచ్‌ఎస్‌సీ) తదితర సంస్థల సహకారంతో ఈ శిక్షణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్యూటీ థెరపిస్ట్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ ఫోటో మేకప్ ఆర్టిస్ట్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, సీఆర్ఎం డొమెస్టిక్ నాన్‌వాయిస్, సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్, ఎంబ్రాయిడరీ మిషన్ ఆపరేటర్, స్పెషలైజ్డ్ సూయింగ్ మిషన్ ఆపరేటర్, డొమెస్టిక్ ఐటీ హెల్ప్‌డెస్క్ అటెండెంట్, వేర్‌హౌస్ అసోసియేట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, టెలికాం కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, ఆప్టికల్ ఫైబర్ టెక్నీషియన్, ఇన్‌స్టోర్ ప్రమోటర్, హ్యాండ్‌హెల్డ్ డివైస్ టెక్నీషియన్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, వేర్‌హౌస్ సూపర్‌వైజర్ తదితర ఉపాధి ఆధారిత కోర్సులు అందుబాటులో ఉంటాయని వివరించారు. 8వ తరగతి, 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్హత కలిగి 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఈ శిక్షణలకు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, విద్యార్హతల ధ్రువపత్రాలతో కలెక్టరేట్‌లోని గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం (గది నెం. ఎస్-30)లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం 99591 59629 నంబర్‌ను సంప్రదించాలని, గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని పద్మజ కోరారు.

# "అమ్మ మాట -- అంగన్‌వాడి బాట" ప్రత్యేక నమోదు కార్యక్రమం

## ప్రథమ తరగతిలో చేరనున్న చిన్నారులకు విద్యారంభ్ సర్టిఫికెట్ల అందజేత



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (మే 30):**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా ప్రభుత్వం కార్యక్రమం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కీసర మండలంలోని నర్సంపల్లిలో "అమ్మ మాట -- అంగన్‌వాడి బాట" పేరుతో ప్రత్యేక నమోదు కార్యక్రమం (న్యూ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్) నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రీ-స్కూల్ విద్యను పూర్తి చేసి ప్రథమ తరగతిలో ప్రవేశిస్తున్న చిన్నారులను అభినందిస్తూ వారికి "విద్యారంభ్ సర్టిఫికెట్లు" అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ,... చిన్నారుల విద్యాభ్యాసంలో అంగన్‌వాడి కేంద్రాల పాత్ర, ప్రాథమిక విద్య ప్రాముఖ్యత, బాలల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రథమ తరగతిలో చేరుతున్న 4 నుంచి 6 సంవత్సరాల చిన్నారులకు విద్యారంభ్ సర్టిఫికెట్లు అందజేసినట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా బాలల నమోదు పెంపు, నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్య అందించడం, ప్రతి చిన్నారి విద్యను పొందేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు ఆరోగ్యకరమైన ఆహారం, పరిశుభ్రత, మానసిక, శారీరక వికాసానికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పిల్లల ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించడంతో పాటు తల్లిదండ్రులకు అవసరమైన సూచనలు అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు, 3 నుంచి 6 సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో సెక్టార్, ప్రాజెక్టు స్థాయిలో కూడా ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# సరస్వతి అంత్య పుష్కరాలు ముగింపు దశకు భక్తులు

## అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 30**
సరస్వతి అంత్య పుష్కరాలు ముగింపు దశకు వచ్చిన సందర్భంగా రానున్న రెండు రోజులు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పుష్కర ఘాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సేవలు, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఎండల నుండి రక్షణ చర్యలు తదితర అంశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. రద్దీ ఉండే ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో వాహనాలు రద్దీ, ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. వాహనాలు క్రమబద్ధీకరణ, రద్దీ నియంత్రణకు పోలీసు, రవాణా, దేవాలయంలో భక్తులు క్యూ పాటించుట, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతి రాజ్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎండ దృష్ట్యా భక్తులు తెల్లవారుజాము నుండే త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించి స్వామి దర్శనానికి వచ్చే అవకాశం ఉందని అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన విధుల్లో అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

# ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 30** : తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు గారు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఐటీ, పరిశ్రమల రంగాల అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు రాష్ట్ర పురోగతికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. మంత్రి మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ప్రసాద్ , మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి సీనియర్ నాయకులు అంతగిరి బాలపోచయ్య , నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మచ్చ రాజేశం ,వీరేశం , రజినీకాంత్ సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు చల్ల నారాయణ మాజీ సర్పంచ్ లు యాదగిరి గౌడ్, పోతారాజు పర్శరాములు ,మాజీ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జ్యోతి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు రమేష్ యువజన సంఘాల అధ్యక్షులు వార్డ్ సభ్యులు రేగుల కార్తీక్ , మైనార్టీఅధ్యక్షులు జమాల్ యువజనకాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రోజుసంతోష్ , మాజీ ఎంపీటీసీ కిషోర్ , తుమ్ముంట రాజేందర్ రెడ్డి , బద్దశీ హన్మంత రెడ్డి ,బాల్ రెడ్డి ,బంగారి ఆంజినేయులు, ఏలూక అనిల్ కొట్టేపెల్లి బాబు ,బాలు టైగర్, ఒగ్గు మధు ,శివరాం , నిఖిల్ సింగారి శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ , రవి ,బడుగు లింగం పర్శ ఐలయ్య ,శంకర్, కుమార్ సురేష్ , తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103